
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 191 | 08 సోమవారం, జూన్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



# రేపు పశ్చిమ గోదావరి జిల్లాలో - సీఎం చంద్రబాబు పర్యటన

- రేపు పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు పర్యటన
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
- గడిచిన 6 నెలల్లో 26.46 లక్షల పాస్‌పుస్తకాలు అందజేసిన ప్రభుత్వం


(నేషనలిస్ట్ వాయిస్)

ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (జూన్ 8) పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఆచంట నియోజకవర్గంలోని సిద్ధాంతం గ్రామంలో జరిగే ఈ సభలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి స్వయంగా అందజేస్తారు. అనంతరం రైతులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకుంటారు.

వివరాలు 2లో

# భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

- గత దశాబ్దంలో సంతానోత్పత్తి రేటు 2.3 నుంచి 1.9కి తగ్గుదల- విద్యా, పట్టణీకరణ పెరగడమే ప్రధాన కారణమని పుణుల విశ్లేషణ
- భవిష్యత్తులో భారత జనాభా తగ్గుముఖం పట్టవచ్చని నివేదికల వెల్లడి




2



# హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం..

● రేపటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

2 లో

# అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం..

- 'టాస్మాక్'పై విజయ్ కీలక నిర్ణయం



(నేషనలిస్ట్ వాయిస్)

మద్యం అమ్మకాల్లో లీకేజీలు, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే అడ్డుకోవాలని ఆదేశం ఈ అక్రమ వసూళ్ల ద్వారా నెలకు రూ. 102 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (ంఎఖ) అధినేత సి.జోసెఫ్ విజయ్ తన మార్క్ పాలనను ప్రారంభించారు.

వివరాలు 2లో



## మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్..

● ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

- ప్రధాని మోదీ బహూకరించిన ల్యాబ్-గ్రోన్ వజ్రంపై జిల్ బైడెన్ ఆసక్తి

(నేషనలిస్ట్ వాయిస్)

భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తనకు బహూకరించిన ఒక అరుదైన వజ్రాన్ని తన వద్దే ఉంచుకోవాలని అనుకున్నానని, కానీ అమెరికా ప్రభుత్వ నిబంధనలు, దాని భారీ విలువల కారణంగా చివరికి దానిని వెనక్కి ఇచ్చేయాల్సి వచ్చిందని అమెరికా మాజీ ఫస్ట్ లేడీ డాక్టర్ జిల్ బైడెన్ (జీఅశ్రీశ్రీ దీఱవవఅ) వెల్లడించారు.

వివరాలు 2లో

# రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- మీకు హిట్లరే స్ఫూర్తి అంటూ ఎద్దేవా
- మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా అని విమర్శ
- బెంగళూరులో రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా పోస్ట్

(నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు.



వివరాలు 2లో

# విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..

## భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

- భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్- దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్ - దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు

(నేషనలిస్ట్ వాయిస్)

భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు.

వివరాలు 2లో



# 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి.. సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం




● హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏజెన్సీని ఏర్పాటు చేశానన్న సీఎం రేవంత్ ● బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యలు ● రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీవ్ర ఆగ్రహం ● ఇది కాంగ్రెస్ హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమన్న బీజేపీ ● చారిత్రకంగా రేవంత్ వాదనలో నిజం లేదంటున్న నిపుణులు

(నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను సమర్థించుకుంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైనది.

వివరాలు 2లో

# 26 లక్షలు స్టాక్ ఉందన్నారు.. ఉంటే చూపించండి

- బొగ్గు నిల్వలపై హరీశ్ రావు

(నేషనలిస్ట్ వాయిస్)

రామగుండంలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలను పరిశీలించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బొగ్గు నిల్వలు ఉండి ఉంటే ఇక్కడ 200 మంది పోలీసులను పెట్టి మమ్మల్ని ఆపాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా హరీశ్ రావు అన్నారు.

వివరాలు 2లో



# భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి (రీప్లేస్‌మెంట్ లెవెల్) కంటే కిందకు పడిపోయిందని ఆయన హైలైట్ చేశారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గింది. ముఖ్యంగా, బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా ఏళ్ల క్రితమే పడిపోయింది" అని తన పోస్టులో పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) ప్రతి మహిళకు 2.1 పిల్లలు అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.9కి క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.2కి పడిపోయిందని, ఇది ఫిన్‌లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొంది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువ అని స్పష్టం చేసింది. సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి, దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే, జననాల రేటు తగ్గుతున్నప్పటికీ, 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం, మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

# హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం... రేపటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే బత్తిని సోదరుల చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమైంది. మృగశిర కార్తెను పురస్కరించుకుని ఆస్తమా రోగులకు అందించే ఈ ప్రసాదం పంపిణీ రేపు (జూన్ 8) రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. మృగశిర కార్తె రాత్రి ప్రవేశిస్తుండటంతో ఈ మార్పు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జూన్ 9వ తేదీ రాత్రి వరకు ఈ పంపిణీ నిరంతరాయంగా కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి స్వయంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఫ్యాన్లు, కూలర్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, సీపీఆర్ బృందాలను సిద్ధంగా ఉంచారు. భద్రత కోసం పోలీసులు, షీ టీమ్స్, సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం పంపిణీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు జూన్ 8 ఉదయం 6 గంటల నుంచి జూన్ 9 రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఆర్టీసీ బస్సులు, వ్యాన్లలో వచ్చేవారు గాంధీభవన్ లేదా గృహకల్ప వద్ద, ఆటోల్లో వచ్చేవారు షెజాన్ హోటల్ వద్ద దిగి గ్రౌండ్స్‌కు చేరుకోవాలి. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

# అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం..

మొదటిపేజీ తరువాయి

టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్! శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల సంస్థ 'టాస్మాక్' (ఞూపీూజ) ప్రక్షాళనపై ఆయన ఉక్కుపాదం మోపారు. టాస్మాక్ హోల్‌సేల్, రవాణా, రిటైల్ విక్రయాలలో జరుగుతున్న భారీ నిధుల మళ్లింపును, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతి రూపాయి నేరుగా ప్రభుత్వ ఖజానాకే చేరాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీఎం విజయ్‌కు సమర్పించిన నివేదికల ప్రకారం.. టాస్మాక్ సరఫరా వ్యవస్థలో నెలకు సుమారు రూ. 102 కోట్ల మేర అనధికారిక వసూళ్లు జరుగుతున్నట్లు తేలింది. ఈ లెక్కన గత ఐదేళ్లలో దాదాపు రూ. 1,600 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు కాకుండా పక్కదారి పట్టినట్లు అంచనా వేస్తున్నారు. మద్యం తయారీదారుల నుంచి రిటైల్ దుకాణాల వరకు ప్రతి లిక్కర్ కేస్‌పై రూ. 90, బీర్ కేస్‌పై రూ. 40, వైన్ కేస్‌పై రూ. 20 చొప్పున ఈ అక్రమ వసూళ్ల నెట్‌వర్క్ నడుస్తోంది. దీనితో పాటు వివాదాస్పదంగా మారిన 'రూ. 10 ఖాళీ సీసాల డిపాజిట్ స్కీమ్'లో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టేందుకు జూన్ చివరి నాటికి డిపాజిట్ మొత్తాన్ని నేరుగా ఎంఆర్‌పీ (వీ=ా) లో కలపడం లేదా డిజిటల్ రీఫండ్స్ ప్రవేశపెట్టడం వంటి సంస్కరణలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆదాయం పోయినా పర్లేదుఎన్నికల హామీల్లో భాగంగా పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, బస్టాండ్‌లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 717 మద్యం షాపులను మూసివేయాలని సీఎం విజయ్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి సుమారు రూ. 8,000 కోట్ల ఆదాయం తగ్గనుంది. అయినప్పటికీ, ఆ నష్టాన్ని పూడ్చడానికి మద్యం ధరలను పెంచే ఆలోచన లేదని క్యాబినెట్ స్పష్టం చేసింది. ఈ సంస్కరణలపై మద్య నిషేధం, అబ్కారీ శాఖ మంత్రి కె. విగ్నేష్ మాట్లాడుతూ.. "అవినీతి ద్వారా లేదా ప్రజల బాధల ద్వారా వచ్చే ఆదాయం మా ప్రభుత్వానికి అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. లీకేజీలను తక్షణమే అరికట్టి, ప్రజల సొమ్మును తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేర్చడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. 'మద్య రహిత తమిళనాడు' లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రక్షాళనలో టాస్మాక్ తర్వాత మైనింగ్ శాఖలోని అక్రమాలపై సీఎం విజయ్ దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. ఈ తొలి క్యాబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలకు సంబంధించిన 436 పథకాలపై కూడా మంత్రుల బృందం సమగ్ర సమీక్ష నిర్వహించింది.

# మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం

మొదటిపేజీ తరువాయి

# చేసుకోలేకపోయిన జిల్ బైడెన్..

## ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

ఈ వారం మార్కెట్లోకి విడుదలైన ఆమె ఆత్మకథ 'వ్యూ ఫ్రమ్ ద ఈస్ట్ వింగ్: ఎ మెమోయిర్' (ఎఅవష టతీశీవ్ ష్ట్రవ జుఖర ఔఱఅస్త్ర: ూ వీవఎశీఱతీ) పుస్తకంలో వైట్ హౌస్ జీవితం, విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2023 జూన్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆయన జిల్ బైడెన్‌కు భారతదేశంలో స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన 7.5 క్యారెట్ల కృత్రిమ వజ్రాన్ని (ఞఎ-+తీశీషఅ ఱఖఎశీఅ) బహుమతిగా ఇచ్చారు. "ఆ వజ్రం చాలా అద్భుతంగా ఉంది. ల్యాబ్-గ్రోన్ వజ్రాల తయారీలో భారత్ సాధించిన ప్రగతికి అది ఒక ప్రతిరూపం. ఆ గిఫ్ట్ నన్ను ఎంతగానో ఆకర్షించింది" అని జిల్ బైడెన్ తన పుస్తకంలో రాసుకొచ్చారు. రూల్స్ అడ్డుపడ్డాయిఅమెరికా నైతిక నిబంధనల ప్రకారం వైట్ హౌస్ అధికారిక హోదాలో అందుకునే ఏ బహుమతి అయినా వ్యక్తిగత సొత్తు కాదు, అది అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికే చెందుతుంది. అయితే, సదరు బహుమతిని మార్కెట్ ధర చెల్లించి సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. "ఈ వజ్రం తన సొంత ఊరిలో 2,500 డాలర్ల (దాదాపు రూ. 2 లక్షలు)తో తయారైందని, దానికి సంబంధించిన బిల్లు కూడా ఉందని ప్రధాని మోదీ నాతో చెప్పారు. దాంతో, అంత తక్కువ ధర అయితే నేనే డబ్బులు కట్టి ఆ వజ్రాన్ని కొనేద్దామని అనుకున్నాను" అని జిల్ బైడెన్ పేర్కొన్నారు. కానీ, ఆమె ప్లాన్ కాస్తా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ వాల్యుయేషన్‌తో మారిపోయింది. అమెరికా అధికారులు ఆ వజ్రాన్ని పరిశీలించి దాని విలువ ఏకంగా 20,000 డాలర్లు (సుమారు రూ. 16.6 లక్షలు) గా నిర్ధారించారు. మోదీ చెప్పిన ధర కంటే అధికారులు కట్టిన విలువ చాలా ఎక్కువగా ఉండటంతో ఆమె ఆ వజ్రాన్ని సొంతంగా కొనాలనే ఆలోచనను విరమించుకున్నారు. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఆ వజ్రాన్ని కేవలం అధికారిక వేడుకల కోసం అద్దెకు తీసుకునే (దీశీతీతీశీష) వెసులుబాటు ఉండటంతో.. జిల్ బైడెన్ దాన్ని ఒక ఉంగరంలో చేయించుకుని వైట్ హౌస్ ఈవెంట్లలో ధరించారు. అయితే, బైడెన్ ప్రభుత్వం ముగిసి వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆ ఉంగరాన్ని తిరిగి ప్రభుత్వ స్టోరేజ్ రూమ్‌కు అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఇదే సందర్భంలో ఫ్రెంచ్ ఫస్ట్ లేడీ బ్రిగిట్టే మాక్రాన్ ఇచ్చిన బ్రాస్‌లెట్ ధర తక్కువగా ఉండటంతో తానే సొంత డబ్బులు పెట్టి కొనుక్కున్నానని, ఉక్రెయిన్ ఇచ్చిన ఒక బ్రోచ్ విలువను అధికారులు 14,063 డాలర్లుగా తేల్చారని జిల్ బైడెన్ తన పుస్తకంలో గుర్తు చేసుకున్నారు.

# రేపు పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన పాస్‌పుస్తకాల్లోని తప్పులను సరిదిద్ది, పారదర్శకమైన రీతిలో కొత్త పాస్‌పుస్తకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రైతుల సమక్షంలోనే భూములను రీ-సర్వే చేసి, వారి ఆమోదం తర్వాతే తుది రికార్డులను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతీ నెలా ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా రైతులతో సమావేశమై, వారి సమక్షంలోనే అధికారులతో భూ వివరాలను చదివించి పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు.

### 6 నెలల్లో 26.46 లక్షల పాస్‌పుస్తకాల పంపిణీ

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, జనవరి నుంచి రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి కాగా, అందులో 6,459 గ్రామాలకు చెందిన 26.46 లక్షల మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ప్రభుత్వం అందించింది. రానున్న 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి, 67.32 లక్షల పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు.

దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్లాక్‌చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తోంది. దీని ద్వారా ప్రతీ భూ యూనిట్‌కు ఒక శాశ్వత బ్లాక్‌చైన్ ఐడీ కేటాయిస్తున్నారు. తద్వారా రికార్డులను తారుమారు చేయడం అసాధ్యం. సర్వే నుంచి తుది రికార్డు వరకు ప్రతి దశలోనూ రైతు ఈ-కేవైసీని తప్పనిసరి చేశారు.

### ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

సోమవారం ఉదయం 10:25 గంటలకు అమరావతి నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 11 గంటలకు సిద్ధాంతం గ్రామానికి చేరుకుంటారు. 11:15 గంటలకు 'మీ భూమి-మీ హక్కు' ప్రజా వేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు రైతులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం 3:15 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు ముగించుకుని సాయంత్రం 5:35 గంటలకు తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి.. సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

మొదటిపేజీ తరువాయి

ఆయన కోర్ టీమ్‌ను హైడ్రా అని పిలిచేవారు, వారు ఎవరినైనా హతమార్చగలరు. అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి హైడ్రా అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో చారిత్రక నిజం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిట్లర్‌కు 'హైడ్రా' పేరుతో ఎలాంటి హంతక బృందం లేదని, వాస్తవానికి నాజీ జర్మనీపై బ్రిటన్ వైమానిక దళం జరిపిన బాంబు దాడి ఆపరేషన్‌కు ఆ పేరుందని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఇది కాంగ్రెస్ పార్టీ 'హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి' నిదర్శనమని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. దీన్ని 'తానాషాహి' (నియంతృత్వం) అని అభివర్ణించారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ, ఇది కాంగ్రెస్ నైజమని విమర్శించారు. అటు బీఆర్ఎస్ పార్టీ కూడా రేవంత్ వ్యాఖ్యలను ఖండించింది.

# రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి

నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కూల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

# 26 లక్షలు స్టాక్ ఉందన్నారు.. ఉంటే చూపించండి

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ బృందం రామగుండంలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలను పరిశీలించేందుకు వెళ్లింది. పరిశీలనకు వెళ్లిన మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో హరీశ్ రావు పోలీసుల వ్యవహార శైలి, ప్రభుత్వ తప్పుడు ప్రకటనలపై మండిపడ్డారు. బొగ్గు నిల్వలు ఉండి ఉంటే ఇక్కడ 200 మంది పోలీసులను పెట్టి మమ్మల్ని ఆపాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా హరీశ్ రావు అన్నారు. అక్కడ 7 లక్షల మెట్రిక్ టన్నులుండాలే. 50 వేలు కూడా లేదు. నిన్న మా కార్మికులు పోయి వచ్చి నాకు ఫోన్ చేశారు. కంప్యూటర్‌లో మాత్రం 7 లక్షల మెట్రిక్ టన్నులు రామగుండంలో ఆర్జీ 1లో ఉన్నట్టు రాశారన్నారు. కానీ నిజంగానే 50 వేలు ఎందుకుందని కార్మికుల పక్షాన, ప్రజల పక్షాన మేం అడుగుతున్నం. మీ నుంచి సమాధానం లేదు. చూడటానికి వెళ్తాం. నిజంగానే 6 లక్షలుందా..? నిన్న సింగరేణి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. 26 లక్షలు స్టాక్ ఉందన్నరు. అందులో భాగంగా ఆర్జీ 1 లో 5 లక్షలు కానీ 6 లక్షలు కానీ ఉండాలి కదా..? మరి 5 లక్షలుందా.. అక్కడ. చూపించండి ఉంటే అని ప్రశ్నించారు. లేదు కనుకనే పోలీసోళ్లను పెట్టి మమ్మల్ని ఆపుతున్నరని మండిపడ్డారు.

# విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు.. భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

మొదటిపేజీ తరువాయి

ప్రతికూల రాజకీయాలకు యువత దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీట్-యూజీ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (జజీపీ) నిర్వహించిన భారీ నిరసనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో శనివారం జరిగిన 'మేధావుల సదస్సు' (×త్వశ్రీశ్రీవఙ్ఖుశ్రీం వీవవ్)లో నితిన్ నబిన్ ప్రసంగించారు. విదేశీ గడ్డపై నుంచి డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా భారతీయ యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "విదేశాల్లో కూర్చుని తామే భారత యువతకు దిశా నిర్దేశం చేయగలమని, వారిని కీలుబొమ్మలుగా మార్చవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, భారత యువత గ్రామాల్లోని రైతుల మధ్య, కోచింగ్ సెంటర్లలో, కాలేజీ క్యాంపస్‌లలో నివసిస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వారు కీలుబొమ్మలుగా మారడానికి సిద్ధంగా లేరు" అని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్య నిరసనలు ఒకే.. కానీ..దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న నబిన్.. వారిని ప్రతికూల రాజకీయాల్లోకి లాగాలని చూస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు అందరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య ప్రమాణాలను కాలరాసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను దేశాభివృద్ధికి ఉపయోగించాలి తప్ప, సమాజంలో అలజడులు సృష్టించడానికి కాదని హితవు పలికారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన పొలిటికల్ సెటైరిస్ట్ అభిజీత్ దిప్కే స్థాపించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (జజీపీ)కి సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల వేడి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిన తరుణంలో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడి వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

# మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 404వ వారపు స్వచ్ఛభారత్ కార్యక్రమం

**తూప్రాన్, జూన్ 7. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 404వ వారపు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం ఎనిమిదో వార్డులోని న్యూ హమ్నాపూర్ తండాలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే సీసీ రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, మెకిన్ యువత కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ గోపి, వార్డు సభ్యులు కృష్ణ, వేణు, తిరుపతి, మాజీ వార్డు సభ్యుడు శ్రీను, మెకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో భారీ చోరీ..

## తిరుపతి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు అపహరణ

**తూప్రాన్, జూన్ 7. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని లక్ష్మీ కాలనీలో భారీ చోరీ చోటు చేసుకుంది. బాధితుడు సురం చంద్ర మౌళి తెలిపిన వివరాల ప్రకారం, ఆయన ఈ నెల 29న ఉదయం 7 గంటల ప్రాంతంలో కుటుంబంతో కలిసి తిరుపతి దేవస్థానం దర్శనానికి వెళ్లారు. అనంతరం ఈ రోజు తెల్లవారు జామున సుమారు 1.30 గంటలకు ఇంటికి చేరుకోగా ఇంటి ప్రధాన తాళాలు పగుల గొట్టబడి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తాళాలు కూడా ధ్వంసం చేసి, అందులో ఉన్న వస్తువులను చిందరవందరగా పారేసినట్లు గుర్తించారు. బీరువాలో భద్రపరిచిన సుమారు 4 తులాల బంగారం, 15 తులాల వెండి ఆభరణాలు, కొంత నగదుతో పాటు డెల్ కంపెనీకి చెందిన ల్యాప్‌టాప్ను గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వేలిముద్రల నిపుణుల సహాయంతో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. కాలనీలో వరుసగా జరుగుతున్న చోరీలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, రాత్రి వేళల్లో పోలీసు గస్తీని మరింత పెంచాలని కోరుతున్నారు.



# ఆహార భద్రత నిబంధనలు పాటించాలి

## జిల్లా ఆహార భద్రత అధికారి జి మహేష్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల ఆహార సంబంధిత వ్యాపార నిర్వహకులు ఆహార భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఆహార భద్రత శాఖ అధికారి జి మహేష్ తెలిపారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్ లో హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ డిజిగ్నేటెడ్ అధికారి బి వాసు రామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి మహేష్ మాట్లాడుతూ, ఆహార సంబంధిత వ్యాపారం చేసే వారందరూ భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార ఉత్పత్తులను తయారు చేయకూడదని, ఆహార ఉత్పత్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని తెలిపారు. ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో సంస్థల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 65 మంది ఎఫ్ బిఓలు, జిల్లా కేంద్రంలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని తక్షణమే తరలించి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 07 (నేషనలిస్ట్ వాయిస్):**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండలం దేవులవాడ, వేమనపల్లి మండలం గొర్లపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, జిల్లాలో కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ క్రమంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని త్వరితగతిన కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం తరలింపు కొరకు అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం వేమనపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో కలిసి వరి ధాన్యం తరలింపునకు కావలసిన రవాణా సౌకర్యానికి సంబంధించిన కార్యాచరణ పరిశీలించి, రవాణా గుత్తేదారులతో చరవాణి ద్వారా మాట్లాడి అదనపు లారీలను కేటాయించాలని, రానున్న వర్షాకాలం దృష్ట్యా కొనుగోలు చేసిన వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన ఆదివారం రాత్రి కల్లా తరలించి జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉద్ధృతం

## -గుర్తింపు సంఘం కేంద్ర కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్7(నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.కొత్తగూడెం ఆర్సీఓఏ క్లబ్‌లో ఆదివారం జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కేంద్ర కౌన్సిల్ సమావేశం తొలి రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులు సంక్షేమం ఉద్యోగ భద్రతకు విఘాతం కలిగించే విధానాలను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావలసిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కొత్త గనుల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని నిలిచిపోయిన మెడికల్ బోర్డులను పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు ప్రమోషన్లు క్లర్క్ పోస్టుల భర్తీ డిస్మిస్ అయిన కార్మికులకు ప్రత్యేక అవకాశం కల్పించడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత నెల గోలేటి నుంచి కొత్తగూడెం వరకు నిర్వహించిన సింగరేణి జాత విజయవంతం కావడంలో సహకరించిన కార్మికులు నాయకులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక వ్యతిరేక విధానాలు పెరుగుతున్నాయని విమర్శించారు. పెర్క్‌పై ఆదాయపు పన్నును యాజమాన్యమే భరించాలని స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మైనింగ్ స్టాఫ్ ప్రమోషన్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నాయకులు కోరారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు యూనియన్ నాయకుడు కొమురయ్య కాంస్య విగ్రహ పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వై.వి.రావు, ముస్కే సమ్మయ్య, సెంట్రల్ సెక్రటరీలు వంగ వెంకట్, వీరస్వామి, వివిధ ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.




# వ్యవసాయానికి రైతులను దూరం చేసేందుకు కుట్ర

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్7(నేషనలిస్ట్ వాయిస్):**

వ్యవసాయ రంగానికి రైతులను దూరం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. ఆదివారం మంచి కంటి భవన్లో కొక్కెర పార్టీ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలను నామమాత్రంగా పెంచి రైతులను దగా చేసిందన్నారు. దీనివలన వ్యవసాయానికి రైతును దూరం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కనీస మద్దతు ధరలను నామమాత్రంగా పెంచుతున్నట్లు ప్రకటించడం ద్వారా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి భారతదేశ రైతులను మోసం చేసిందనీ ఆయన అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగుమందులు డీజిల్ పెట్రోల్ విద్యుత్ నీరు వంటి సాగు పెట్టుబడి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పెంపు ఏమాత్రం సరితూగదన్నారు. భూమిలేని నిరుపేద రైతులు చిన్న మధ్యతరగతి రైతులు కౌలు రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు. విత్తనాలు ఎరువులు పురుగుమందులు డీజిల్ విద్యుత్ నీటిపారుదల యంత్రాలు కూలీల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో రైతులు ఎదుర్కొంటున్న సాగు కష్టాలు చాలా ఎక్కువ ఉన్నాయన్నారు. కార్పొరేట్లు వ్యవసాయ వ్యాపార సంస్థలకు అనుకూలంగా ఉన్న రైతు



వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలని ఆయన కోరారు. ధనిక అనుకూల విధానాలను ఓడించడానికి నిరంతరం పోరాడాలని ఆయన రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎలమంచిలి రవికుమార్, కె.ధర్మ, కొండబోయిన వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, ఈ సీసం రాంబాబు, బచ్చలకూర శ్రీనివాస్, శంకరన్న, లక్ష్మీ, నరసయ్య, శ్రీదేవి, సమ్మక్క పుల్లయ్య, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న నల్లగొండ కలెక్టరేట్ వద్ద సిపిఐ ధర్నా..

## అధిక సంఖ్యలో హాజరు కావాలి.. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు.

**వేములపల్లి నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 7.**



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా పెంచడంతో నిత్యవసరాల ధరలు పెరిగి సామాన్య ప్రజానీకానికి పెనుబారంగా మారాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో జరిగిన మండల సమితి సభ్యుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జూన్ 10వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ ధరలు పెరగకముందే ఒక నెలలో ఆరుసార్లు డీజిల్ పెట్రోల్ ధరలు పెంచడం గ్యాస్ ధరలు పెంచడం దాని వలన సామాన్య ప్రజలపై పెను భారం అయిందన్నారు. బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చినప్పుడు 74 రూపాయలు ఉన్నటువంటి పెట్రోల్ ఇవ్వాల మూడంకల స్థాయిలో పెట్రోల్ పెరగడం దాంతోపాటు డీజిల్ కూడా అదే పద్ధతులు పెరగడం రైతులపై ప్రజలపై నేను భారంపడే పరిస్థితి ఉందని వారన్నారు. ఇవ్వాలా రవాణా వ్యవస్థ మీద భారం పడటంతో నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగినయని వారన్నారు. అంతే కాకుండా అడుగుపిండి ఒక బస్తాకు 300 నుండి 400 రూపాయల వరకు పెరగడం వలన దాంతోపాటు డీజిల్ పెరగడం వలన గతం కంటే రైతులకు పెట్టుబడి ఎక్కువ పెరిగిందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాలు ఈ భారత దేశంలో సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు బ్రతికే ఒక భారంగా జీవనం గడుపుతున్నారని వారన్నారు. దాని తోడు ఇయ్యాల రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యూరియా ఆఫ్ తీసుకొని వచ్చి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని యుద్ధ ప్రాతిపదిక పైన యూరియా ఆఫ్ ని తొలగించాలని చెప్పేసి వారన్నారు. ఈ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలన్నిటిని వెంటనే పూర్తి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల సమితి సభ్యులు బోస్కా పరమేష్ మద్దిరాల వేణుగోపాల్ రెడ్డి రోష మురళి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బండి సదానందం ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీ

**మందమర్రి, జూన్ 07 (నేషనలిస్ట్ వాయిస్):**

పట్టణంలోని పాత బస్టాండ్ లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాకా వెంకటస్వామి, కలవతమ్మ, జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం 70 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బత్తుల తిరుపతి మాట్లాడుతూ, పాత బస్టాండ్ లో ఎండాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రం విజయవంతంగా 70 రోజులు పూర్తి చేసుకున్నారని, పేదల పెన్నిధిగా పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతూ బీద ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక నాయకుడు బండి సదానందం యాదవ్ అని అన్నారు. నిరుపేదలకు అండగా, పేదవారి పెళ్లిళ్లకు పెద్దన్నగా ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం చేస్తూ, ఎంతోమందికి సహాయం చేస్తున్న బండి సదానందం యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి వివేక వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ల ఆశీర్వాదం ఉండాలని, వారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మేకల రాజన్న, నాగుల దుర్గయ్య, సత్తన్న, వడ్ల రాజన్న, తోటరాజు, గంగుల వీరేశం తదితరులు, పాల్గొన్నారు.







# (పి పి ఎల్ )--2026 జర్నలిస్టుల క్రికెట్

## మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) జూన్ 7**

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, పోటీల్లో ప్రతిభ కనబరిచిన జర్నలిస్టు క్రీడాకారులకు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డులను అందజేసి అభినందనలు తెలిపారు. క్రీడాస్ఫూర్తితో జర్నలిస్టులు నిర్వహించిన ఈ పోటీలు విజయవంతంగా సాగాయని, ఇటువంటి కార్యక్రమాలు స్నేహభావాన్ని మరియు ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.





# ఆర్గానిక్ ఫుడ్ తో చేపల పెంపకం

## నేడు మృగశిర -పోటెత్తానున్న కొనుగోలుదారులు

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్7(నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని తుంగారం గ్రామ సమీపంలో ఉన్న చెరువు నందు సాయిని ఉపేంద్రరావు అనే వ్యక్తి ఆర్గానిక్ ఫుడ్ తో చేపల పెంపకాన్ని చేపట్టాడు. ఉపేంద్రరావు తన చెరువులో వివిధ రకాల చేపల పెంపకానికి శ్రీకారం చుట్టి చేపల ఎదుగుదలకు ఆర్గానిక్ ఫుడ్ తో పాటుగా పల్లి చెక్కను ఉపయోగిస్తూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. చేప రకాన్ని బట్టి ధరను నిర్ణయిస్తూ వినియోగదారులకు విక్రయిస్తూ వ్యాపార అభివృద్ధిని పెంచు కుంటున్నాడు. సోమవారం మృగశిర సందర్భంగా తుంగారం చెరువు వద్ద ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం వరకు స్వచ్ఛమైన చేపలను విక్రయించడం జరుగుతుందని వ్యాపారస్తుడు సాయిని ఉపేంద్రరావు పేర్కొన్నారు.



# జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు ప్రారంభం

**మందమర్రి, జూన్ 07 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల రమేష్ ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు జూన్ 14న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలకు ఎంపిక కాబోతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, పెన్కాక్ సిలాట్ కేంద్ర ప్రభుత్వం గుర్తించిన క్రీడలలో ఒకటని తెలిపారు. ఈ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే కొన్ని ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్కాక్ సిలాట్ జిల్లా అధ్యక్షుడు పోచంపల్లి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్, కోశాధికారి మెయిన్, ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, మాస్టర్స్ రంగ రమేష్, రమేష్ రాజా, జెట్టి కృష్ణ, కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు నష్టం

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్7(నేషనలిస్ట్ వాయిస్):**

లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య అన్నారు. ఆదివారం ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికులను బానిసలుగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ వలన అనేక మంది కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగాల్సింది పోయి ఈ కోడ్ ల వలన కొంత నష్టం జరుగుతుందని తెలిపారు. కార్మికుల సమస్యలు వాటి పరిష్కారాల భవిష్యత్తు కర్తవ్యాలపై చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 10వ తేదీన ఇల్లందులో రాజకీయ శిక్షణ తరగతుల నిర్మాణ జనరల్ బాడీని సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని నాగేశ్వర రావు, కొత్తగూడెం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరి మల్లికార్జునరావు, యన్.సంజీవ్, నాయకులు శరత్, వాసు, రాజేశ్వరి, గడిదాసు, వెంకన్న, లిక్కి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

## 18 నుండి పైపడిన మహిళలందరికీ చీరలు ఇవ్వాలి

## 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్7(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో ఆదివారం కార్పొరేటర్ మునిగడప పద్మ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేతాజీ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని కోరారు. అందరికీ ఒకే రంగు కలర్ చీరలు కాకుండా వివిధ రకాల కలర్ల చీరలను ఇవ్వాలని పేర్కొన్నారు. నాణ్యత కలిగిన చీరలు ఇస్తే బాగుండేదని అన్నారు. వీటిపట్ల అయిష్టత వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. లేదంటే చీరల బదులు బతుకమ్మ దసరా రంజాన్ క్రిస్మస్ పండగల సమయాల్లో ఇంట్లోకి అవసరమైన పప్పులు చక్కెర గోధుమపిండి నూనె తదితర కిరాణా సరుకులు ఇస్తే ప్రజలు సంతోషిస్తారని పేర్కొన్నారు. చీరల పంపిణీలో ఆర్ పిలు బానోత్ జానకి మేడిపల్లి కవిత డ్వాక్రా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కూచన కృష్ణారావు సేవలు చిరస్మరణీయం

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్7(నేషనలిస్ట్ వాయిస్):**

బహుముఖ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రత్యేక తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారుడు దివంగత కూచన కృష్ణారావును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసు కోవాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. ఇటీవల మృతిచెందిన కూచన కృష్ణా రావు కుటుంబాన్ని ఆదివారం మద్దెల బృందం పరామర్శించి కూచన కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మద్దెల శివ కుమార్ మాట్లాడుతూ కూచన కృష్ణారావు ఎంజీ రోడ్డు మసీదు పక్కన నేతాజీ వ్యాయామశాలను స్థాపించి ఎందరో యువకులకు సేవలందించారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో కూడా ఆయన క్రియాశీలక పాత్రను పోషిం చారని తెలిపారు. కూచన కృష్ణారావు బహుముఖ రంగాలలో అందించిన విశిష్ట సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ ఆత్మీయ ఓదార్పు కార్య క్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ నాయకులు అపరబాలు అల్లి శంకర్, గుండా రమేష్, సుంద్రు రఘునాథ్, బొమ్మెర అశోక్, మచ్చ పృథ్వీరాజ్, సాయికుమార్ వారి కుటుంబ సభ్యులు సతీమణి జయలక్ష్మి కుమారుడు సురేష్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సంస్కృతి పరిరక్షణతో పాటు కళాకారుల ప్రోత్సాహానికి కృషి చేస్తాం -మేయర్ గుమ్మాల మమత

**మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ ) జూన్ 7**



మహబూబ్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీ రామాలయంలో తెలంగాణ బీసీ మహాసభ మహిళా విభాగం మరియు శ్రీ విద్యాలక్ష్మి సరస్వతి మ్యూజిక్ అండ్ డాన్స్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందిన చిన్నారులు తక్కువ సమయంలోనే ప్రతిభ కనబరచడం అభినందనీయమని పేర్కొన్నారు. శాస్త్రీయ నృత్యాలు పిల్లల్లో ఆరోగ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. సంగీత, నృత్య కళలను అభ్యసిస్తున్న విద్యార్థులను మరియు కళాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొంటూ, నిర్వాహకులు ప్రతిపాదించిన సంగీత, నృత్య పాఠశాల ప్రారంభానికి తనవంతు సహకారం, ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు కుమ్మరి రామచంద్రయ్య, కందమూరి బ్రహ్మయ్య, సిద్ది రామయ్య, మైత్రి యాదయ్య, మెట్టుకాడి శ్యామ్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు బి. సునీత, పసులు రమాదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 18 రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా బాలికలకు మూడవ స్థానం

**చేగుంట జూన్ 07(నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

ఈనెల 5, 6 తేదీల్లో భుదేరా మండలం కేంద్రంలోని ఆక్సిజన్ యూనివర్సిటీలో జరిగిన అండర్ 18 బాలబాలికల రగ్బీ పోటీలలో తెలంగాణ జిల్లాలోని 18 జిల్లాల నుంచి క్రీడాకారులు క్రీడాకారిణిలు పాల్గొనగా మెదక్ జిల్లా బాలికలు మంచి ప్రతిభ చూపి మూడో స్థానం కైవసం చేసుకొని కాంస్య పథకం సాధించారని కోచ్ కర్ణం గణేష్ రవి కుమార్ తెలిపారు. మెదక్ జిల్లా టీం లో నవ్యశ్రీ,రోజా, అంజలి, సోనా,అఖిల,షారిభా,గాయత్రి,దివ్య, వర్షశ్రీ,ఎస్తేర్ రాణి, సుప్రియ,వంద నా పాల్గొన్నారు. వీరు మంచి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి లో కాంస్య పతకం సాధించడం పట్ల మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి, పీడీ లు శారద, రంగీలా, జయశీల తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




# ఈదురు గాలులకు విరిగిన చెట్లు వెంటనే స్పందించిన అక్కన్నపేట పోలీసులు

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలోని జనగామ క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా చెట్లు విరిగి రోడ్డుపై పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే అక్కన్నపేట పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్ డోజర్ సహాయంతో రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. వర్షం కారణంగా ఏర్పడిన సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన అక్కన్నపేట పోలీస్ సిబ్బందిని స్థానికులు, వాహనదారులు అభినందించారు. పోలీసులు వేగంగా స్పందించి రహదారిపై పడిన చెట్లను తొలగించడంతో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు పేర్కొన్నారు.




# కొత్తగూడెం నియోజకవర్గం పరమేష్ యాదవ్ ని సన్మానించిన “కోనేరు చిన్ని

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 07.**

కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ గా నియమితులైన కావడగాని పరమేష్ యాదవ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) కోనేరు చిన్ని గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కొత్తగూడెం టౌన్ లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు సాగాలని సూచించారు, అనంతరం ఈ శుభ సందర్భంలో పరమేష్ చిన్ని కి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ కార్పొరేటర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు,55వ డివిజన్ కార్పొరేటర్ హరిహరన్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండ స్వామి,రవి గౌడ్,పొన్నాకంటి సంజీవ రాజు,ఎండీ.అమీన్ తదితరులు పాల్గొన్నారు



# అగ్నివీర్‌గా ఎంపికైన యువకులకు ఘన సన్మానం

## - భవిష్యత్‌కు ఆదర్శంగా నిలవాలని భాస్కర్ గౌడ్ ఆకాంక్ష

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 7:**

దోమ మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన యువకులు భారత సైన్యంలో అగ్నివీర్ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామంలో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్ అగ్నివీర్‌గా ఎంపికైన యువకులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ యువత దేశ రక్షణకు సేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమని అన్నారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో యువకులు ఈ విజయాన్ని సాధించారని కొనియాడారు. వారి విజయం గ్రామంలోని ఇతర యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు యువకులను అభినందించి, విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని అగ్నివీర్‌గా ఎంపికైన యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆటో కార్మికుల విన్నూతన ప్రదర్శన

**తిరువూరు, నేషనలిస్ట్ వాయిస్**

దేశంలో ఐదు రాష్ట్రాలలో ఎన్నిక లు ఐపోయిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఆయిల్ ధరలను విపరీతంగా పెంచి వేసి ప్రజల నడ్డి విరగగొట్టిందని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు ఎన్ సి హెచ్ సుప్రజ అన్నారు. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ గ్యాస్, కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం ద్వారా ముఖ్యంగా ఆటో కార్మికులు, చిన్న చిన్న వాహనదారులు, మోటార్ సైకిల్ పై చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లు ఇంధన పెంపు భారం మోయలేక పలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంధనం, ఆయిల్ ధరల పెంపు భారం దేశ ప్రజల మొత్తం పైన భారం పడిందని, వెంటనే ఇంధనం, ఆయిల్ ధరల తగ్గించాలని సుప్రజ ప్రభుత్వాన్ని కోరారు. తిరువూరులో బోసు బొమ్మ ఆటో సెంటర్లో డీజిల్, పెట్రోల్, సిఎన్జి గ్యాస్ ధరలపెంపుదలకు నిరసనగా ఆటో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేస్తూ తిరువూరు మెయిన్ రోడ్డుమీద ఆటోకు తాడుగట్టి లాగుతూ విన్నూతన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం, బి వెంకటేశ్వరరావు, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై మాలమహానాడు నిరసన

## - పినపాక మండల అధ్యక్షులు నూలు కృష్ణ, భద్రద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రవికుమార్ కండించారు

**(నేషనలిస్ట్ వాయిస్) జూన్ 07, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు రాత్రికి రాత్రే తొలగించడంపై మాలమహానాడు పినపాక మండల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాలమహానాడు పినపాక మండల అధ్యక్షులు నూలు కృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం దళితుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని మండిపడ్డారు. స్థానిక ఎశ్రీఖ పాయవేంకటేశ్వర్లు దృష్టి పెట్టి వెంటనే విగ్రహాన్ని యథాస్థానంలో పునఃప్రతిష్టించాలని కోరారు మహనీయుడు కీ ఇంత అవమానం జరుతుంటే ఏమాత్రం పట్టించు కొక పోతే ఎలా మా పార్టీ అని మా ఎశ్రీఖ అని మేము కొట్టుకు సస్తాము ఇప్పుడు మీరు మమ్మల్ని పట్టిచ్చుకోక పోతే ఎలా అంబేద్కర్ అంటే అందరి వాడు అని మాలమహానాడు భద్రద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రవికుమార్ హేచ్చరించారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వాచ్‌మెన్ హుస్సేన్‌ను పరామర్శించిన వాగ్దేవి కళాశాల యాజమాన్యం

**హుజురాబాద్ జూన్ 07 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హుస్సేన్‌ను శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల యాజమాన్యం పరామర్శించి ఆర్థిక సహాయం అందించింది. హుస్సేన్ గత 10 సంవత్సరాలుగా హుజురాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ వైద్య ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి హుస్సేన్‌ను పరామర్శించి, తమ వంతు సహాయం అందించారు. వైద్య ఖర్చుల కోసం దాతలు సహకరించాలని బాధితుడు హుస్సేన్ వేడుకుంటున్నాడు. సహాయం అందించదలచిన దాతల కోసం: ఫోన్ పే / గూగుల్ పే నెంబర్: 9502924807



# కుమ్మర కుల వృత్తి దారుల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు టి ఆర్ కె ఎస్ వినతి

**సుల్తానాబాద్,జూన్-07నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఆదివారం కలిసి కుమ్మర కులస్తుల పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి వినతి పత్రం అందజేశారు. కుమ్మర ఆత్మ భవనం ట్రెస్ట్ నిర్మాణం కోసం మూడు కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించాలని పేర్కొన్నారు. ప్రతి ఏడాది లాగే నిర్వహించబోయే లోయర్ ట్యాంక్ బండ్ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం వద్ద నిర్వహించే బోనాల జాతర నిర్వహణతో పాటు ఈ జాతరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను, ఇతర మంత్రులను ఆహ్వానించడం జరిగిందన్నారు. కుమ్మర కుల వృత్తి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెరువులో కుంటల్లో కుమ్మర కుల వృత్తి కోసం తీసే మట్టికి సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి అమంచి రాజలింగము, రాష్ట్ర అస్సోసియాట్ అధ్యక్షులు కే. లక్ష్మి నారాయణ, టి.కే. శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామన్ కోల్ వీరేశం,వృత్తి విభాగం రాష్ట్రఅధ్యక్షులు గుండాల గోవర్ధన్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కమ్మంపటి సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అగిరిశెట్టి వీరన్న, నిమ్మలూరి శ్రీనివాస్, రామన్ కోల్ ప్రభాకర్, నడికుడ అశోక్, ఆమంచి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# రైతు కష్టాలు లేని తెలంగాణే టీఆర్ఎస్ లక్ష్యం

## - పాంచజన్యాలను ప్రజల్లోకి తిసుకుపోతాం.

## - కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తాం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కవితమ్మను తెలంగాణకు తొలి మహిళ ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రంలో మహిళల స్థితి గతులు మారుతాయి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ఈరోజు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మ్యాకల తిరుపతి ఆధ్వర్యంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఉద్యమకారులు తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు. కానీ రాష్ట్ర ఎర్పడిన తరువాత ప్రజలు ఆశించిన స్థాయిలో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచెయ్యలేదు కనుకనే కేసిఆర్ ను ఇంటికి పంపించారు. తరువాత వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు నాలుగు వందల ఇరవై హామిలి ఇచ్చి అధికారంలోకి వచ్చారు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాదిరిగా భూములను అమ్మడం లేదా చౌకగా వారి అనుచరులకు అప్ప చెప్పటమే తప్ప వారికి ప్రజా సంక్షేమం మీద ధ్యాస లేదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల సమస్యల మీద కేవలం తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ మాత్రమే పోరాటం చేస్తుందని వారు అన్నారు. కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు ఒక్కతే ఈ ప్రభుత్వ అవినీతి ప్రశ్నిస్తుందని రానున్న రోజులలో తెలంగాణకు కవితమ్మ నాయకత్వం అవసరం కవితమ్మ ప్రవేశ పెట్టిన పాంచజన్యం ఈదేశ రాజకీయాలలో ఒక విప్లవాత్మక నిర్ణయం ఈ దేశంలో ఇప్పటికీ కవితమ్మ చెప్పిన పంచ సూత్రాలను ప్రవేశ పెట్టిన నాయకుడేలేరు అందుకే రాష్ట్ర ప్రజానీకం కవితమ్మ వైపు చూస్తుంది ముఖ్యంగా మహిళలు, యువకులు, రైతులు తెలంగాణ ఉద్యమకారుల, బడుగు బలహీన వర్గాలు ఈరోజు కవితమ్మ అడుగులో అడుగేసి ముందుకు నడవడం కోసం చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక చొప్పదండి నియోజకవర్గం నాయకులు గుండేటి తిరుపతి, పిట్టల సత్యం, యండి బషీర్, జిల్లా బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అధివాసి జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు మల్లారెడ్డి, చంటి శ్రీనివాస్, సిపెల్లి వెంకటేష్, గాలిపెల్లి రత్నాకరచారి, లింగంపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి తిరుపతి యండి రాజీ, పుసాల పవన్, యండి బషీర్, కైఫ్, నునే చరణ్, పల్లె శారద, అంజలి, అపర్ణ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపూర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీలో రూ.17 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.రామచంద్రపూర్ కాలనీ ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో జగిత్యాల న్యూస్ (జూన్ 7):**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి సూచించారు. తేజ హాస్పిటల్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, అతిసారం వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, శుభ్రమైన నీటిని మాత్రమే తాగడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చు అని అన్నారు. వ్యాధుల బారిన పడినప్పుడు తేలికపాటి, పోషకాహారం తీసుకోవడంతో పాటు ఎక్కువగా ద్రవ పదార్థాలు, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో తేజ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వేణు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. గ్రామ సర్పంచ్ పరశురాం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు



# చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొండబాల


**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**

ఖమ్మం నగర తెలుగుదేశం నాయకులు మల్లెంపాటి రాము నాయనమ్మ మల్లెంపాటి సరోజనమ్మ దశదిన కార్యక్రమం ఖమ్మం నగరం లోని వారి స్వగృహంలో జరిగినది అట్టి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటంబసభ్యులను పరామర్శించిన జిల్లా తెలుగుదేశం నాయకులు కొండబాల కరుణాకర్ , రాయలకోటేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వరరావు , చావా కోటేశ్వరరావు , కర్ణాటి అశ్వనీకుమార్ , నల్లమోతు సత్యనారాయణ , బోడేపూడి రవి, మల్లెంపాటి లహరిన్ తదితరులు పాల్గొన్నారు



# మద్దిశెట్టి సామేలు దాఖలు చేసిన ఆర్టీఐ ఫిర్యాదుపై తెలంగాణ సమాచార కమిషన్ స్పందన సంబంధిత అధికారులకు నోటీసులు జారీ

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**



తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామానికి చెందిన ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు దాఖలు చేసిన ఆర్టీఐ ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ స్పందించింది.ఫిర్యాదు నెం. 4490/ఏ ఆర్/2025 కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయబడినట్లు అధికారిక పత్రాల ద్వారా వెల్లడైంది.ఈ వ్యవహారంలో సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయానికి చెందిన ప్రజా సమాచార అధికారిని (పీ ఐ ఓ) పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్, సంబంధిత రికార్డులతో సమాచార కమిషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.ప్రజలకు సమాచారం హక్కు చట్టం కింద సమాచారం అందించడం ప్రతి ప్రభుత్వ శాఖ బాధ్యత అని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తాను చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగడానికి ఆర్టీఐ చట్టం ఎంతో.ఉపయోగపడుతుందని, ప్రజలు తమ హక్కుల కోసం చట్టబద్ధ మార్గాల్లో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.మద్దిశెట్టి సామేలుజాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ వై సి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి

# జీలకుంటకు జాతీయ స్థాయిలో కీర్తి తెచ్చిన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా పురస్కార స్వీకారం

**సుల్తానాబాద్ జూన్-07 నేషనలిస్ట్ వాయిస్**

ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం మరోసారి జాతీయస్థాయిలో తన ప్రతిభను చాటుకొని ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.హైదరాబాద్ మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటిషన్ అండ్ ఎగ్జిబిషన్ రెండు వేల ఇరవై ఆరు లో ఆయన తీసిన ఛాయాచిత్రం తృతీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా ఇరవై వేల రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు చేతుల మీదుగా స్వీకరించారు. దేశవ్యాప్తంగా కళాకారులు పంపించిన ఎనిమిది వందల ఇరవై కళాఖండాల్లో జ్యూరీ సభ్యులు ఎంపిక చేసిన రెండు వందల యాభై ఉత్తమ కళాఖండాలు ప్రదర్శనకు ఎంపిక కాగా, వాటిలో వీరేశం రూపొందించిన ఛాయాచిత్రం ప్రత్యేక గుర్తింపు పొందింది. ఒడిశాలో గిరిజనుల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఛాయాచిత్రానికి ఈ పురస్కారం దక్కింది. ఫోటోగ్రఫీ రంగంలో ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో అనేక పురస్కారాలు అందుకున్న వీరేశం, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఐదవ ఎడిషన్ పోటీల్లో కూడా తృతీయ బహుమతి సాధించడం విశేషం ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ, సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు దేశంలోని ప్రముఖ కళాకారులతో పోటీపడి బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఫోటోగ్రఫీ తనకు ప్రాణమని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రకృతి అందాలు, పండుగలు, గిరిజనుల జీవన విధానాన్ని చిత్రీకరిస్తున్నానని తెలిపారు. ఒక ఫోటో వెయ్యి భావాలను పలికిస్తుందని పేర్కొంటూ, ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, జేఎన్ఎఫ్ఏయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ ఆనంద్ గడప, చిత్రమయి ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..





# రూ.39 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


**(నేషనలిస్ట్ వాయిస్) జూన్ 07, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మండలంమణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రూ.39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు, పట్టణంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏఈ సత్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, శానిటరీ జవాన్ నరేందర్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, దొబ్బల వెంకటప్పయ్య, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, 14వ వార్డు అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, తాత ప్రసాద్, గణేష్ రెడ్డి, పాతూరు వెంకన్న, తోపుడి శ్రీను, డీవీ, జరుపుల జగన్, పురం రవి, చింతల కృష్ణ, కొర్లకుంట అప్పారావు, అబ్దుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**



ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జాని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం నాడు గంపలగూడెంలో నవాబ్ జాని విలేకరులతో మాట్లాడుతూ టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధ్యాయుల మనో భావాలను గౌరవించవలసినదిగా కోరారు. టెట్ ఒక్కటి ప్రపంచంలో బోధన అర్హతకు ప్రామాణికం కాదని, స్వాతంత్రం వచ్చి సుమారు 8 దశాబ్దాలు కావస్తున్న మన దేశంలో ఉపాధ్యాయులకు ఎటువంటి టెట్ అర్హత లేకుండానే ఇప్పటివరకు బోధన చేశారని అయినప్పటికీ మంచి ఫలితాలే సాధించారని తెలిపారు. ప్రభుత్వ ఇతర శాఖల ఉద్యోగులకు లేనటువంటి ఇన్ సర్వీస్ పరీక్షలు మూడు సంవత్సరాల అర్హత సాధించకపోతే ఉద్యోగ విరమణ చేయాలి అనే విధానం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుల కు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. ఇలాంటి విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టీచర్స్ సొసైటీ ప్రెసిడెంట్ నర్రెడ్ల సంజీవరెడ్డి, గంపలగూడెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ రంగనాథ్, జి రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయ శీలరావు, అట్లూరి సుధాకర్ రెడ్డి, పి ఆర్ టి యు నాయకులు నాగరాజు, బుద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని మల్లన్న స్వామి సమీపంలో హై లెవెల్ వంతెన

**(నేషనలిస్ట్ వాయిస్) జూన్ 07, పినపాక ప్రతినిధి.**


అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామపంచాయతీ లో ఎన్నో శతాబ్దాలుగా ఉన్నటువంటి శ్రీ మల్లికార్జున స్వామి ఎదురుగా ఉన్నటువంటి హై లెవెల్ బ్రిడ్జి పనుల్లో జాప్యం జరుగుతున్నది, నాణ్యత లేని మెటీరియల్ తో పనులు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, సుమారు 25 లక్షల రూపాయలతో నిర్వహిస్తున్నటువంటి బ్రిడ్జికి కనీసం క్వాలిటీ వాడకపోవడం చాలా దురదృష్టకరం 8ఎఎ రాడ్డుతో నిర్మాణం, ఎన్నో ఏళ్లు ఉండవలసిన హై లెవెల్ వంతెనకు ఇలా క్వాలిటీ లేని రాడ్లతో నిర్మిస్తే రేపు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు, ఒక సామాన్యమైన వ్యక్తి ఒక ఇంటిని నిర్మించాలంటే కనీసం 10 ఎంఎం రాడ్లను ఉపయోగిస్తున్నారు అలాంటి 25 లక్షల రూపాయలకు రెండు పేద కుటుంబాలకు కూడా ఇంటిని నిర్మించి ఇవ్వవచ్చు అలాంటప్పుడు బ్రిడ్జి క్వాలిటీ లేని నాణ్యతలేని వస్తువులు వాడడం వల్ల రేపు ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. తక్షణమే ఆ వంతెన పై అధికారులు పర్యవేక్షించి నాణ్యమైన మెటీరియల్ వాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.





# జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలిగా ఎర్రం అనిత నియామకం

**సుల్తానాబాద్, జూన్-07 నేషనలిస్ట్ వాయిస్**



పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎర్రం అనిత ను నియమించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి తిరుమల రావు,జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్, ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్, ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎర్రం అనిత మాట్లాడుతూ మహిళా వాలీబాల్ క్రీడాభివృద్ధికి, యువ క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎర్రం అనిత కు క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు..

# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఎర్రబెల్లి హామీ

**జనగామ, జూన్ 7 (నేషనలిస్ట్ వాయిస్):**

ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, తడిసిన ప్రతి గింజను సైతం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఎర్రబెల్లి దృష్టికి తీసుకెళ్లారు. పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నెలల తరబడి ఎండలో ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తాల కొరత తీవ్రంగా ఉందని, లారీలు అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు బస్తాకు రూ. 5 చొప్పున అదనపు భారం మోస్తున్నామని తెలిపారు.రైతుల సమస్యలను విన్న ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ఎన్నడూ లేనివిధంగా ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. రైతులు రెండు నెలలుగా ధాన్యం అమ్మకానికి పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం సకాలంలో రైతుబంధు అందించడంలో విఫలమైందని, కనీసం పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సైతం సకాలంలో అందడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో లారీలు, బస్తాల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంకా పెద్ద ఎత్తున ధాన్యం రోడ్లపైనే నిల్వ ఉందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు రైతుల పక్షాన ఉద్యమం కొనసాగిస్తామని ఎర్రబెల్లి స్పష్టం చేశారు.



# PMJ జువెలరీ షాప్ దోపిడీ కేసు ముగ్గురు నిందితుల పోలీస్ కస్టడీ ముగింపు, ఆయుధాలు-మొబైల్ రికవరీ

- బీహార్‌లో మరో కీలక నిందితుడు (ూా-10) అరెస్ట్.

- వివరాలు వెల్లడించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**




న్యాయస్థానం ఆదేశాల మేరకు ౖవీజీ జువెలరీ షాప్ దారిదోపిడీ (ఋఎశీఫ్ఎ) కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు ప్రధాన నిందితులను పోలీసులు నాలుగు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు. 03-06-2026 ఉదయం 11:00 గంటల నుండి 07-06-2026 ఉదయం 10:30 గంటల వరకు ఈ పోలీస్ కస్టడీ కొనసాగింది. పోలీస్ కస్టడీలో విచారించిన నిందితుల వివరాలు:ూా-1: సుబోధ్ సింగ్ (తండ్రి: ఈశ్వరి ప్రసాద్ సింగ్, నివాసం: చిష్టిపూర్ గ్రామం, చాందీ ౖూా, నలందా జిల్లా, బీహార్)ూా-2: రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్ (వయస్సు: 41 సం॥, నివాసం: ఆసన్సోల్ సౌత్ ౖూా, పశ్చిమ బర్ధమాన్ జిల్లా, పశ్చిమ బెంగాల్)ూా-3: రవీష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్ (వయస్సు: 23 సం॥, నివాసం: హిల్సా మండల్, నలందా జిల్లా, బీహార్) విచారణ విశేషాలు & రికవరీ: పోలీస్ కస్టడీ సమయంలో పంచుల (సాక్షుల) సమక్షంలో నిందితులను సుదీర్ఘంగా విచారించగా, కీలకమైన ఆయుధాలు మరియు మొబైల్ ఫోన్ రికవరీ అయ్యాయి. ఆయుధాల స్వాధీనం: నిందితులు ూా-2 మరియు ూా-3లు ఇచ్చిన సమాచారం మేరకు, వారిని వెంటబెట్టుకుని వెళ్ళగా... వెలిచాల బైపాస్ రోడ్ వద్ద గల చెట్ల పొదలలో దాచి ఉంచిన, నేరానికి ఉపయోగించిన రెండు (02) పిస్టల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్ స్వాధీనం: నిందితులు తప్పించుకుపోయిన మార్గమైన ధర్మపురి వైపు విచారణ జరపగా, మద్దునూరు గ్రామ పరిధిలోని బగ్గారం మండల అటవీ ప్రాంతం సమీపంలో నేరానికి సంబంధించిన ఒక ఎఆజశీ కంపెనీ (వెండి గులాబీ రంగు) మొబైల్ ఫోన్‌ను గుర్తించి, పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుల అసహకారం తప్పుదారి పట్టించే యత్నం: విచారణలో కొంత సమాచారం సేకరించినప్పటికీ, నిందితులు పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించలేదు. దొంగిలించిన సొత్తు (బంగారు,వజ్రాల ఆభరణాలు) ఎక్కడ దాచారు? ఎవరికి విక్రయించారు? ఎవరెవరికి ఆర్థిక లావాదేవీలు జరిగాయి? అనే కీలక సమాచారాన్ని నిందితులు ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నారు. ఆభరణాల దాచివేత, రవాణా విషయాలపై నిందితులు పరస్పర విరుద్ధమైన, తప్పుదారి పట్టించే వాంగ్మూలాలు ఇచ్చారు. ముఖ్యంగా, గతంలో గుండాల అటవీ ప్రాంతంలో సొత్తు దాచినట్లు చెప్పిన ూా-2 (రఘునాథ్ కర్మాకర్), ఇప్పుడు ఆ సమాచారం నుండి వెనక్కి తగ్గాడు. కేసును ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించడానికే నిందితులు ఇలా చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో, నిందితులను మరికొన్ని రోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ గౌరవ న్యాయస్థానంలో ప్రత్యేకంగా రిక్విజిషన్ (=వనబఅంఔఅశీఅ) దాఖలు చేయనున్నారు. లిపరారీలో ఉన్న మరో కీలక నిందితుడి (ూా-10) అరెస్ట్:ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకోవడానికి పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ బృందం ఒక భారీ విజయాన్ని సాధించింది.అరెస్ట్ వివరాలు: తేది: 04-06-2026 న బీహార్ రాష్ట్రం, పాట్నా జిల్లాలోని సలింపూర్‌లో ూా-10 నిందితుడైన అమర్‌సింగ్ అలియాస్ పహిల్వాన్ అలియాస్ అమరేంద్ర కుమార్ సింగ్ (తండ్రి: దివంగత రమేశ్వర్ సింగ్, వయస్సు: 43 సం., నివాసం: రూపాస్ మహాజీ, సలింపూర్ ౖూా) ను పోలీసులు విజయవంతంగా అరెస్ట్ చేశారు. నిందితుడిని అక్కడ స్థానిక న్యాయస్థానం ముందు హాజరుపరిచి, కరీంనగర్‌కు తీసుకువచ్చి ఇక్కడి న్యాయస్థానంలో ప్రవేశపెట్టడానికి పోలీసులు ట్రాన్సిట్ వారెంట్ (ౖఞ్ఖఅంఞ్ ఔఞ్ఖతీఞ్ఖఞ్) పొందారు. ప్రస్తుతం ప్రత్యేక పోలీస్ బృందం నిందితునితో కలిసి కరీంనగర్‌కు ప్రయాణంలో ఉన్నది.ఈ కేసులోని మిగిలిన పరారీ నిందితుల కోసం గాలింపు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని సీపీ గౌష్ ఆలం తెలిపారు.

# నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది - తిలక్

## మేధన్స్ ఫుడ్ జోన్ ను టాంగో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు తో కలిసి ప్రారంభించిన ఎర్రం బాలగంగాధర్ తిలక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**





ఖమ్మం నగర ప్రజలకు సరికొత్త రుచులను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి 'మేధన్స్ ఫుడ్ జోన్' సిద్ధమైంది. ఖమ్మం నగరం గుట్టల బజార్, కిన్నెరసాని థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హోటల్‌ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ మరియు టాంగో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌ను ప్రారంభించిన అనంతరం యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఖమ్మం నగరం రోజురోజుకూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పెరుగుతున్న జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు రావడం. శుభపరిణామన్నారు. వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ప్రజలకు కేవలం ఆహారాన్ని రుచిగా అందించడమే కాకుండా.. నాణ్యత, శుభ్రత పాటించినప్పుడే వ్యాపారం దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. మేదాన్స్ ఫుడ్ జోన్ నిర్వాహకులు కూడా అదే బాటలో పయనించి కస్టమర్ల మనసులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు. బాలగంగాధర్ తిలక్ మేధాన్స్ ఫుడ్ జోన్ యొక్క ప్రోప్రైటర్స్ కూచిపూడి శ్రీనివాసరావు,కూచిపూడి ఉదయ్ కుమార్ ను అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టాంగో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టాంగో జిల్లా కార్యదర్శి కొనిదేనా శ్రీనివాస్, టాంగో అసోసియేషన్ అధ్యక్షులు కోమగిరే దుర్గ ప్రసాద్, టాంగో జాయింట్ సెక్రటరీ వల్లూరి శ్రీకాంత్,కూరపాటి రుక్మారావు, జిల్లా సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ డి. శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి ముద్దు కృష్ణ, మెట్టు సల్మాన్, కూచిపూడి ప్రవీణ్ కుమార్, కూచిపూడి ఉపేందర్, దేవరకొండ ఫని, సురవెల్లి శ్రీనివాస్, కలకోట వెంకన్న, వెంపటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ధైర్యంగా వెళ్లి కంటి ఆపరేషన్లు చేయించుకోండి

## 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మర్రిగూడం మండలం జూన్ 7**



నల్గొండ జిల్లా మర్రిగూడం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మర్రిగూడ మండల ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండవసారి ఏర్పాటుచేసిన 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.వైద్య శిబిరానికి కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్క మహిళలను వృద్ధులను ఆత్మీయంగా పలకరించి వ్యక్తిగత బాగోగులు కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.కంటి చికిత్సకు ఎంపికైన వారికి భయపడకుండా చికిత్స చేయించుకొండని ధైర్యం చెప్పారు. కంటి ఆపరేషన్ చేయించుకుంటే ప్రతి ఒక్కరికి చూపు బాగా కనిపిస్తుందని, ఆపరేషన్ అవసరం లేని వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు కూడా ఇస్తామన్నారు.ఆపరేషన్లకు వెళ్లేవారు టెన్షన్ పడకుండా, భయపడకుండా ఉంటేనే ఆపరేషన్ సక్సెస్ అవుతుందని,సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 9766 మందికి కంటి పరీక్షలు చేయించి, 2198 మందికి ఆపరేషన్లు పూర్తి చేయించామని, 4227 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని గుర్తు చేశారు.వేలమందికి ఆపరేషన్ చేయించామని ముందు ముందు ఇంకా చేయిస్తామని, ఆపరేషన్లకు ఎంపికైన వారు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 14న ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఏ-2లకు ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి

## ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

### 37, 32, 33, 34, 5వ డివిజన్లలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ట్రైనింగ్ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని 37, 32, 33, 34, 05వ డివిజన్ల పరిధిలో శాసాహెబ్ మొహల్లా, రజ్వీచమన్ సిటిజన్ కాలనీ, సలఫీ నగర్, హుస్సేనీపుర, అల్ మంజూర్ ఫంక్షన్ హాల్ రోడ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. సూర్యుడు భగ, భగ నిప్పులు కురిపించే విధంగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా దాన్ని లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 1500మంది ప్రతినిధులతో, 390మంది బూత్ లెవల్ ఏజెంట్లతో భారీ స్థాయిలో సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో, ట్రైనింగ్ వర్క్ షాప్ ను బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన







రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అరిఫ్ అహ్మద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దీన్, అన్నేమల్ల సురేష్, గాలి రాజు, తాజుద్దీన్, సాజిద్, వసీం, ఇంతియాజ్ మిర్జా, మేరాజ్, షబ్బీర్, మిర్జా పాషా, షాకిర్ నద్వి, సాలాం చావూష్ ఆయా డివిజన్ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తేనీటి విందుకు హాజరైన భట్టి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**

టీపీ సీసీ సభ్యులు, కొణిజర్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డే నారాయణ రావు పెద్ద గోపతి మరియు చిన్న గోపతి గ్రామ పంచాయతీల అభివృద్ధి దృష్ట్యా సోలార్ పవర్ విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి ని కోరారు వెంటనే ఆమోదించారు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ కొణిజర్ల మండలానికి చెందిన సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్

## పొగాకుకు దూరంగా ఉండండి

## - డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జూన్ 7**

స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో ఆదివారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్ ను గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ (క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు), డాక్టర్ శిరీష (బ్రెస్ట్ సర్జరీ స్పెషలిస్ట్) సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్‌ను ఉద్దేశించి డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పొగాకు క్యాన్సర్‌కు కారకమని, పొగాకు వల్ల నోటి క్యాన్సర్ వస్తుందని తెలియజేయడం జరిగింది. ప్రజలందరూ పొగాకును విడనాడాలని సూచించారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే భయపడవలసిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. ఈ క్యాంపులో మహిళలు ఎక్కువ పాల్గొన్నారని, వీళ్ళందరికీ టెస్టులు చేశామని మూడు రోజుల్లో ఫలితాలు వచ్చిన తర్వాత ఎంతమంది పేషెంట్లు ఉన్నారో తెలుస్తుందని తెలిపారు. అలాగే ఈ క్యాంప్‌ను ఉద్దేశించి చండూరు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి, ఒక్కొక్కరికి పదివేల రూపాయల పరీక్షలను ఉచితంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అదేవిధంగా భవిష్యత్తులో వివిధ రకాల ఉచిత మెగా క్యాంపులను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ మేనేజర్ సుమన్, కోడి గిరిబాబు, కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ్, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కటకం రమేష్, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొండ్రెడ్డి మధు, సిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కర్నాటి శీను, చిలుకూరి అశోక్, గజ్జల కృష్ణారెడ్డి, సరికొండ వెంకన్న, నెల్లూరి శ్రీనివాసులు, పున్న సైదులు, పున్న ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.





# గంట సోమనర్సయ్య మృతి అత్యంత బాధాకరం

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**జనగామ, జూన్ 7 (నేషనలిస్ట్ వాయిస్):**

పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు గంట సోమనర్సయ్య మృతి పట్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం వావిలాల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన ఆయన, సోమనర్సయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి, వారి దుఃఖంలో తాను భాగస్వామినని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంట సోమనర్సయ్య ఉపాధ్యాయ వృత్తికి అంకితభావంతో సేవలందించిన ఆదర్శ వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప గురువుగా ఆయన సమాజంలో చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. సోమనర్సయ్య మృతి విద్యారంగానికి తీరని లోటని పేర్కొన్న ఎర్రబెల్లి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ జిల్లా కార్యదర్శిగా ఏనుగు ముత్యం రెడ్డి నియామకం

**నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**

నిజామాబాద్ (ఇందూరు) పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు యాదగిరి బాబు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణిల ఆదేశాల మేరకు.. భూపతిపూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డిని బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ముత్యం రెడ్డి నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఏనుగు ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. తనకు జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఎంపీ ధర్మపురి అర్వింద్, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శులు సాయి రాజ్ గౌడ్, ఏనుగు రవీందర్, ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు తిరుపతి నాయక్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్లీపూర్ శక్తి కేంద్రం అధ్యక్షుడిగా మణికంఠ

**నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీని గ్రామ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శక్తి కేంద్రం అధ్యక్షుడిగా ఇనుకగుర్తి మణికంఠను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ శక్తి కేంద్రం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన బాజాపా కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు చేయడానికి కుటుంబ సభ్యులందరికీ సహకారంతో పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, సీనియర్ నాయకులు అంగడి పరమేశ్వర్, రాజశేఖర్, రాజగోపాల్, రమేష్, మల్లికార్జున్, రచన్, శశిధర్, ఆదర్శ్, నందు, మణికంఠ కార్యకర్తలు పాల్గొన్నారు



# డబ్బులు తీసుకుని ఇవ్వకుండా తిరుగుతున్న వ్యక్తి ఇంటి ఎదుట బాధితుల ఆందోళన

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్, జూన్ 7.**

బయ్యారం మండల కేంద్రంలోని కైరంకొండ గణేష్ 200 మంది గ్రామస్తుల దగ్గర నుండి సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు తీసుకొని అ డబ్బులను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆదివారం గణేష్ ఇంటి ఎదుట బాధిత మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కూలి నాలి చేసుకుంటూ జీవనం గడుస్తున్న మా నుండి వడ్డీల ఆశ చూపి డబ్బులు తీసుకుని ఇవ్వడం లేదని, మా డబ్బులు తీసుకొని ఇవ్వకుండా కిరాణా వ్యాపారం చేసుకుంటున్నాడని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు అడగబోతే 100 కు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నట్లు వారు తెలిపారు. అప్పులు ఇచ్చి మానసికంగా మనోవేదనకు గురై నలుగురు మృత్యువాత పడినట్లు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించాలని వేడుకున్నారు. లేదంటే ప్రాపర్టీని అమ్మి మాకు డబ్బులు సెటిల్ చెయ్యాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన ఎస్ఐ ప్రశాంత్ బాబు తమ సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చేరుకొని బాధిత మహిళలకు నచ్చచెప్పి స్టేషన్ కు తరలించారు. దీనిపై ఎస్ఐ ప్రశాంత్ బాబుని వివరణ కోరగా విషయాన్ని సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎస్ఐ తెలిపారు.



# వెల్లటూరులో అక్కిరెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వెల్లటూరు గ్రామంలో స్వర్గీయ శ్రీ, శే,అక్కిరెడ్డి, శ్రీ,శే నరసమ్మ దంపతుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వెల్లటూరు గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో కుటుంబ పెద్దల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు తమ పూర్వీకుల సేవలను, కుటుంబ విలువలను స్మరించుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు. తరతరాలుగా కుటుంబ ఐక్యత, పరస్పర సహకారం, ప్రేమాభిమానాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కుటుంబ సభ్యులు పరస్పరం పరిచయాలు చేసుకొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలతో సభ ముగిసింది. పాల్గొన్న కుటుంబ సభ్యులు ఇలాంటి సమ్మేళనాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఆర్. వెంకట్రామ రెడ్డి, ఎ. మాధవ రెడ్డి, డి. విశ్వేశరెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి, మధు భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, ఏ. పురంధర్ రెడ్డి, ఏ. శివానంద రెడ్డి, కే. వెంకట కృష్ణారెడ్డి, కే. మహేశ్వర్ రెడ్డి, పి. శేషి రెడ్డి, కే. బాలస్వామి రెడ్డి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.







# ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలి

## - సర్పంచ్ గుగులోత్ ప్రేమలత

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 7.**



బయ్యారం మండలంలోని నర్సాతండా పంచాయతీలో పర్యావరణ పరిరక్షణపై ఆదివారం సర్పంచ్ గుగులోత్ ప్రేమలత మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని కలగడమే కాకుండా దీని వలన తెలియకుండానే క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్రత్యామ్నాయంగా మోదుగు ఆకులతో తయారు చేసిన ఇస్తార్లను, పేపర్ గ్లాసులు వినియోగించాలని సూచించారు.ఇవి పర్యావరణానికి హానికరం కానివని, ఆరోగ్యపరంగా కూడా మేలు చేస్తాయని తెలిపారు.గ్రామంలో టీ గ్లాసులు,వాటర్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు వంటి ప్లాస్టిక్ వస్తువులను వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులంతా కలిసి కలిసిరావాలన్నారు.గ్రామస్తుల సహకారంతో పంచాయతీని అభివృద్ధి పదంలో తీసుకెళ్తామన్నారు.

# రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలను ఖండించిన తుమ్మల శ్రీనివాస్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 7.**



దేశంలో త్వరలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని,ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను ప్రకటించవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు.ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని,భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేశారు.గతంలో దేశాన్ని ఆర్థిక ఒత్తిళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కాపాడిన వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాహుల్ ఆరోపించారు.రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు,ఇది కచ్చితంగా ప్రజల్లో భయాన్ని వ్యాప్తి చేయడమేనని తుమ్మల శ్రీనివాస్ విమర్శించారు.గత దశాబ్ద కాలంలో ఆర్థిక,రక్షణ వ్యవస్థలను బీజేపీ బలోపేతం చేసిందని గుర్తు చేశారు.పెరుగుతున్న విద్యుత్ వినియోగం,వాహన అమ్మకాలు,ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం,భారీ విదేశీ మారక నిల్వలు వంటివి దేశ ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని శ్రీనివాస్ పేర్కొన్నారు.సునామీ 2013లో వచ్చిందని ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు.కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే,బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు.రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తులేదా అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని వారు తెలిపారు.రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ దేశంలో అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని తుమ్మల శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.

# ఆర్థిక సహాయమే కాదు...ఆపన్న హస్తం కూడా

# - మునిలత కుటుంబానికి అండగా మంత్రి అడ్లూరి

## - కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటాం... తక్షణ సాయంగా రూ. 10 వేల అందజేత

**వెల్గటూర్ జూన్7(నేషనలిస్ట్ వాయిస్)**

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారికి అన్ని విధాలా ఆపన్న హస్తం అందించి అండగా నిలబడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చి మరోసారి నిరూపించారు.ఇటీవల ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్లపల్లికి చెందిన మునిలత అనే మహిళ మృతి చెందిన విషయం విదితమే.ఈ విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు.మునిలత అకాల మరణంతో శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి, తక్షణ సహాయం కింద రూ. 10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడుంటుందని హామీ ఇచ్చారు కుటుంబంలో ఒకరికి దివ్యాంగుల శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగంతో పాటు, భవిష్యత్తులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.ఆపదలో ఉన్న కుటుంబానికి మంత్రి తక్షణమే స్పందించి ఉద్యోగ, గృహ వసతి కల్పిస్తామని హామీ ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎండపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందించి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, గ్రామ సర్పంచ్ మొగిలి ఉప సర్పంచ్



తిరుపతి,వెల్గటూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెరుగు నరేష్ గౌడ్, చర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ వార్డు మెంబర్లు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ జూన్ 07**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 2004-05 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల కాలం తర్వాత ఆదివారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు తమ పాఠశాల జ్ఞాపకాలు ను పంచుకున్నారు ఆనాడు తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు నాగభూషణం మీనయ్య జయ శిరీష జ్యోతి పొన్నం రమేష్ ల బోధనాలను గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా 2004-05 బ్యాచ్ విద్యార్థులు పలువురు పూర్వ విద్యార్థులు తమ విజయాలకు పాఠశాల అందించిన విద్య ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని పలువురు అన్నారు ప్రస్తుత విద్యార్థులకు విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఇరవైసంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం వచ్చిందని ఆనందించారు. ఉపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే స్థాయికి విద్యార్థులు ఎదగడం గర్వకారణంమని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రం రజిత రాణవేణి గంగమణి ఇంద్రాల రజని బైరి శ్రీకళ మచ్చ ప్రత్యక్ష రాధ రాజ్యలక్ష్మి ఉడత మానస తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు - ప్రెస్ క్రికెట్ పోరు పోలీసు జట్టు ఘన విజయం

## - ఆఫ్ సెంచరీ తో ఆకట్టుకున్న గార్ల ఎస్ఐ సాయికుమార్

**గార్ల, జూన్ 7 (నేషనలిస్ట్ వాయిస్)**

పోలీస్ మరియు ప్రెస్ శాఖల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో గార్ల మండలంలోని మర్రిగూడెం మైదానంలో ఆదివారం నిర్వహించిన పోలీస్ వర్సెస్ ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఈ మ్యాచ్‌లో పోలీస్ జట్టు 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 107 పరుగులు చేసింది. జట్టు తరఫున గార్ల ఎస్సై సాయికుమార్ అద్భుత ఆటతీరును ప్రదర్శిస్తూ 52 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించారు. ఆయన కీలక ఇన్నింగ్స్‌తో జట్టుకు పోటీ స్కోరు అందించారు.108 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ప్రెస్ జట్టు, పోలీస్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌ను ఎదుర్కోలేక 87 పరుగులకే ఆలౌటైంది. దీంతో పోలీస్ జట్టు 20 పరుగుల తేడాతో విజయాన్ని కైవసం చేసుకుంది. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన గార్ల ఎస్సై సాయికుమార్‌కు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డు లభించింది. అలాగే బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమగ్ర ప్రతిభ కనబరిచిన బయ్యారం సీఐ రవీందర్‌ను మీడియా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ, "గెలుపోటములు కంటే పోలీస్, ప్రెస్ శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం, పరస్పర సమన్వయం పెరగడమే ఈ మ్యాచ్ ప్రధాన ఉద్దేశం" అని తెలిపారు.





# భూపతిపూర్ లో పద్మశాలీల పోచమ్మ తీర్థాలు

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ జూన్ 7**

భూపతిపూర్ లో పద్మశాలి సేవా సంఘం అధ్వర్యలో దప్పుళ్ళతో, బోనాలతో పోచమ్మ తీర్థాలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కటుకం సతీష్, క్యాషియర్ బోగ సత్తయ్య, సెక్రటరీ వాసాల రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మార్కండేయ యూత్ అధ్యక్షులు జక్కుల సాగర్ మరియు సంఘ నాయకులు బోగ వెంకటేశం, రాజు, వెంకటాద్రి, ప్రసాద్, మధు, రమేష్ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు



# శ్రమ దోపిడీకి గురవుతున్న స్వీపర్లు

## - ఏఐటియుసి నాయకులు శింగు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 7**

ఖమ్మం : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు తెలిపారు. రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న వారు 50వేల మందికి పైగా ఉన్నారని వీరికి గుర్తింపు కానీ, కనీస వేతనం కానీ దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఏఐటియుసి కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో స్వీపర్ల జిల్లా స్థాయి సమావేశం ఎస్కె గౌస్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శింగు -నర్సింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వీపర్లను గుర్తించే పరిస్థితి కూడా లేదని గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను సర్వీస్ పర్సన్గా గుర్తించారని ఆయన తెలిపారు. శ్రమకు గుర్తింపు ఇవ్వలేదని, అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో జాయింట్ అకౌంట్లు ఓపెన్ చేసి ఆ ఖాతాల్లో నుంచి స్వీపర్లకు వేతనాలు ఇస్తున్నారని అరకొర వేతనాల నుంచే చీపుర్లు, ఇతర సామాగ్రి ఇచ్చే పేరుతో కోత విధిస్తున్నారని తెలిపారు. స్వీపర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని అది కూడా - నేరుగా స్వీపర్ల ఖాతాల్లోనే జమ చేయాలని శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్య పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా బాధ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, స్వీపర్ల సంఘం నాయకులు ఎల్. మీరా, పుల్లారావు, దేవా, అన్నపూర్ణ, శిరీష, రాణి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా ఆందోళన...!

## ధరలను తగ్గించాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. పెరుగుతున్న ఇంధన ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయని ఆరోపిస్తూ రోడ్డుపై వంట పొయ్యి ఏర్పాటు చేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయని, పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు పరిస్థితిని పర్యవేక్షించారు.





# ప్రజల సమస్యల పై ప్రతి ఆదివారం ప్రజాయాత్ర

## - సమస్యల పరిష్కారమే ఎజెండా : మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూన్ 7**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో. తెలుసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా పర్యటన నిర్వహించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పీర్జాదిగూడ ఓల్డ్ విల్లెజ్ గుట్ట, డబుల్ బెడ్రూమ్ సముదాయం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తీవ్ర తాగునీటి సమస్యను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే నీరు వస్తోందని, వచ్చినా తక్కువ ఒత్తిడితో సరఫరా కావడంతో అవసరాలకు సరిపోవడం లేదని మహిళలు వాపోయారు. చాలామంది తాగునీటి కోసం ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని, దీంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. అలాగే కొన్ని గల్లిలలో రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజి సమస్యలతో పాటు రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు బిల్లులు రాక నిలిచిపోయాయని అప్పులు తెచ్చి అద్దె కట్టుకునే పరిస్థితి వచ్చిందని పలువురు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు కల్పించి స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. పీర్జాదిగూడ గుట్టపై సుమారు 50 లక్షల లీటర్ల సామర్థ్యంతో భారీ నీటి రిజర్వాయర్‌ను నిర్మించి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పించినప్పటికీ, ప్రస్తుతం ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా అందకపోవడం బాధాకరమని అన్నారు. ఇంతటి మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సి రావడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. వెంటనే నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి క్రమం తప్పకుండా స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ప్రజా పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్





నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్, శ్యామాల శ్రీనివాస్, శ్రీకాంత్, కౌడే సాయి శరత్, బాలరాజు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, గడీల జగన్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాగర్ రెడ్డి, జమీల్, పన్నబాయ్, గోపాల్ రెడ్డి, పాశం నరేందర్ రెడ్డి, సురేష్, పుల్ల శ్రీనివాస్, వెంకట్, వేంకటరమణ తదితరులు కలిసి పాల్గొన్నారు.

# గాయకుడిగా తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎస్పి బాలసుబ్రమణ్యం

## - డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల - ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి ఉత్సవాల పాటల పల్లకిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 07.**

గాయకుడిగా తన గానామృతంతో తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎస్పి బాలసుబ్రమణ్యం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గాన గంధర్వుడు ఎస్ పి బాలసుబ్రమణ్యం జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం ఖాసీం మెగా ఫాన్స్, శ్రీ వెంకటేశ్వర కళా, నాట్యమండలి ల సంయుక్త ఆధ్వర్యంలో పాటల పల్లకి కార్యక్రమం నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ ఎస్ పి బాలసుబ్రమణ్యం సుమారు 40 వేల పైచీలుకు పాటలు పాడి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అయ్యారని కొనియాడారు. గాయకుడిగా, యాక్టర్ గా, మిమిక్రి కళాకారుకునిగా, సంగీత దర్శకునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించి, తెలుగు ప్రజల గృదాయాల్లో చిరస్థాయిగా నిలిచినా వ్యక్తి ఎస్ పి బి అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖాసీం మెగా ఈవెంట్స్, ఖాసీం మెగా ఫాన్స్ అధ్యక్షులు షేక్ ఖాసీం, శ్రీ వెంకటేశ్వర కళా, నాట్యమండలి అధ్యక్షులు షేక్ బాషా (జూనియర్ గద్దర్), సీనియర్ కళాకారుడు పాకలపాటి రొష్యయ్య చౌదరి, దమ్మపేట కళాకారుడు మురహరి నాగరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ జర్నలిస్ట్ చంద్ర నరసింహారావు, వి 6 టీవీ రిపోర్టర్ పోకల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, మహీపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు (వైవీ ), గంధం నర్సింహారావు, కళాకారులూ మౌళా జ్యోతి, ప్రసన్న, రసూల్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులను దగా చేసిన కేంద్ర ప్రభుత్వం

## మద్దతు ధరలు నామ మాత్రమే

## మద్దతు ధర జీవో మార్చే దాకా ఉద్యమం చేపడుతాం

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 07.**

కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలను నామమాత్రంగా పెంచి రైతులను దగా చేసింది దీనివలన వ్యవసాయానికి రైతును దూరం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందని ఈ జీవోని సవరించి రైతులకు మిగులు ఉండే విధంగా మార్చే వరకు ఐక్యంగా పోరాడుదాం అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆదివారం కొక్కెర పార్టీ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కనీస మద్దతు ధరలను నామమాత్రంగా పెంచుతున్నట్లు ప్రకటించడం ద్వారా, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి భారతదేశ రైతులను మోసం చేసిందనీ ఆయన అన్నారు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, పెట్రోల్, విద్యుత్, నీరు వంటి సాగు పెట్టుబడి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పెంపు ఏమాత్రం సరితూగదు ఆయన తెలిపారు 202627 ఖరీఫ్ పంటలకు సంబంధించి ఎం ఎస్ పి ప్రకటించడం ద్వారా, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 'రైతు వ్యతిరేక' స్వభావం మరోసారి బట్టబయలైంది. సాగుకు అయ్యే సమగ్ర వ్యయం కంటే కనీసం 50 శాతం అధికంగా నిర్ణయించాలన్న స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని పదేపదే హామీలు ఇచ్చినప్పటికీ, ప్రకటించిన ఎం ఎస్ పి ఆ స్థాయికి తక్కువగానే ఉందనీ అదేవిధంగా ఇది ఇప్పటికీ అంతకంటే చాలా తక్కువగా ఉండే సాగు వ్యయాల ఆధారంగానే నిర్ణయించారనీ రైతులు తమ పంట ఉత్పత్తులను ఈ ధరలకే విక్రయించాల్సి వస్తే, వారు భారీ నష్టాలను చవిచూడక తప్పదనీ ఆయన అన్నారు గత ఒక్క సంవత్సర కాలంలో సాగుకు అవసరమైన అన్ని రకాల పెట్టుబడుల ధరలు ఆకాశాన్ని తాకాయన్నారు.. పశ్చిమ ఆసియా సంక్షోభ పరిస్థితిని సాకుగా చూపిస్తూ, ప్రభుత్వం తన 'పొదుపు చర్యల' పిలుపు ద్వారా ప్రజలపై మరింత ఆర్థిక భారాన్ని మోపుతోందనీ ఆయన తెలిపారు ఎరువుల కొరత ఇప్పటికే మొదలైంది, దీనిని ఆసరాగా చేసుకుని అక్రమ నిల్వదారులు నల్లబజారులో భారీ లాభాలను ఆర్జిస్తున్నారు. తీవ్రమైన వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతుల ఆత్మహత్యలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని తాజా ఎన్. సి. ఆర్. బి గణాంకాలు కూడా స్పష్టం చేస్తున్నాయనీ ఆయన అన్నారు ఈ సంక్షోభం నుండి బయటపడటానికి ఉన్న ఏకైక మార్గంసాగు ఉత్పత్తికి అయ్యే సమగ్ర వ్యయంలో ఒకటిన్నర రెట్లు నిర్ణయించడం; అదే సమయంలో భూమిలేని నిరుపేద రైతులు, చిన్న, మధ్యతరగతి రైతులు, కౌలు రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం ఒకటే పరిష్కారం చూపిస్తుందని ఆయన తెలిపారు 202627 సంవత్సరానికి అంచనా వేసిన సాగు వ్యయాల ప్రకారం చూస్తే, ప్రధాన ఖరీఫ్ పంటలకు ప్రభుత్వం ప్రకటించిన విలువ, ప్రకారం ఉండాల్సిన ధర కంటే గణనీయంగా తక్కువగా ఉంది. అత్యంత ముఖ్యమైన ఖరీఫ్ పంట అయిన వరి విషయానికి వస్తేప్రభుత్వం ఎం ఎస్ పి ని క్వింటాలుకు రూ. 2,441గా నిర్ణయించింది; కానీ 'జ2+50' సూత్రం ప్రకారం చూస్తే, క్వింటాలుకు రూ. 3,243 ఉండాల్సి ఉంది. దీనివల్ల రైతులు ప్రతి క్వింటాలుకు రూ. 802 నష్టపోవాల్సి వస్తుందనీ ఆయన తెలిపారు బీజేపీ పాలిత రాష్ట్రమైన హర్యానా, వరి సాగు ఉత్పత్తి వ్యయాన్ని రూ. 2,696గా అంచనా వేసి, దానికి అనుగుణంగా రూ. 2,996 కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) కావాలని డిమాండ్ చేసింది; అదేవిధంగా మహారాష్ట్ర, ఉత్పత్తి వ్యయాన్ని రూ. 4,291గా చూపించి, రూ. 4,888 ఎం ఎస్ పి ని కోరింది. అదే తరహాలో, మొక్కజొన్నకు సంబంధించి అవసరమైన " ధర రూ. 2,995.5



ఉండగా, ఎం ఎస్ పి ని కేవలం రూ. 2,410గా నిర్ణయించడం వల్ల క్వింటాల్‌కు రూ. 585.5 నష్టం వాటిల్లుతోంది. సజ్జ రైతులు క్వింటాల్‌కు రూ. 634 నష్టపోనుండగా, జొన్న సాగుదారులు క్వింటాల్‌కు రూ. 1,173 నష్టాలను చవిచూడనున్నారనీ ఆయన పేర్కొన్నారు పప్పుధాన్యాలు మరియు నూనెగింజల విషయంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కందులకు మీస్రాని క్వింటాల్‌కు రూ. 8,450గా నిర్ణయించారు; వాస్తవానికి 'జ2+50%' ధర ప్రకారం అది రూ. 10,995 ఉండాలి, అంటే క్వింటాల్‌కు రూ. 2,545 నష్టం వాటిల్లుతున్నట్లే. మినుము రైతులు క్వింటాల్‌కు రూ. 2,232.5, పెసర రైతులు రూ. 1,856.5 చొప్పున నష్టపోనున్నారనీ ఆయన అన్నారు వేరుశనగ రైతులు క్వింటాల్‌కు రూ. 1,820.5, సోయాబీన్ రైతులు రూ. 1,610.5, పొద్దుతిరుగుడు రైతులు రూ. 1,867.5, నువ్వుల రైతులు రూ. 3,266.5, చొప్పున నష్టపోనున్నారు. కొత్తగా ప్రకటించిన ఎం ఎస్ పి విధానం కింద, పత్తి రైతులు క్వింటాల్‌కు రూ. 2,357.5 నష్టాలను చవిచూడనున్నారనీ ఆయన తెలిపారు మహారాష్ట్రలో సోయాబీన్ ఉత్పత్తి వ్యయం రూ. 6,265గా అంచనా వేయబడింది, దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 7,184 ఎం ఎస్ పి ని డిమాండ్ చేసింది. అయితే, సోయాబీన్ రైతులు ఇప్పటికే తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటూ, ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి నెట్టివేయబడుతున్నారని తెలిసినప్పటికీ, ఎం ఎస్ పి ని ఇంత తక్కువ స్థాయిలో ఉంచడం మోడీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రతిబింబిస్తోందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్, నీటిపారుదల, యంత్రాలు,కూలీల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో రైతులు ఎదుర్కొంటున్న సాగు కష్టాలు చాలా ఎక్కువ. సేకరణ యంత్రాంగాలు బలహీనంగా, పరిమితంగా ఉండటం వల్ల ప్రకటించిన కనీస మద్దతు ధర (మీస్రా) కూడా చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు గత సంవత్సరాల అనుభవం ఇప్పటికే స్పష్టం చేసింది. హామీతో కూడిన సేకరణ లేకపోవడం వల్ల, అధిక శాతం రైతులుతక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవలసి వస్తోందనీ ఆయన అన్నారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టపరమైన హామీ, అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ సేకరణ మౌలిక సదుపాయాలను విస్తరించి, అన్ని పంటలకు హామీతో కూడిన సేకరణ, సబ్సిడీ మద్దతు ద్వారా పెట్టుబడి వ్యయాలను తగ్గించడం, కార్పొరేట్లు,వ్యవసాయ వ్యాపార సంస్థలకు అనుకూలంగా ఉన్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలని ఆయన కోరారు ఈ సవాళ్లను ఐక్యంగా ఎదుర్కోవాలని, ధనిక అనుకూల విధానాలను ఓడించడానికి నిరంతరం పోరాడాలని ఆయన రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఉపాధ్యక్షులు ఎలమంచిలి రవికుమార్ కె ధర్మ కొండబోయిన వెంకటేశ్వర్లు బుల్లి సత్యనారాయణ మోరంపూడి శ్రీనివాసరావు ఈ సీసం రాంబాబు గణేషు మూర్తి బచ్చలకూర శ్రీనివాస్ శంకరన్న లక్ష్మీనరసయ్య శ్రీదేవి సమ్మక్క పుల్లయ్య బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10న ఇల్లందులో జరిగే ఐఎఫ్టియు జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 07.**

భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులను బానిసలుగా చేస్తుందని ఆ వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వలన అనేకమంది కార్మికులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగాల్సింది పోయి ఈ కోడుల వలన కొంత నష్టం జరుగుతుందని ఇది రేపు కార్మికులకు ప్రమాదంగా మారే అవకాశం ఉంది అని ఆయన తెలియజేశారు. భారతదేశంలో కార్మికుల పట్ల వస్తున్నటువంటి సమస్యలు వాటి పరిష్కారాలు భవిష్యత్తు కర్తవ్యాలపై చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే జూన్ 10న ఇల్లందులో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు కొత్తగూడెం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరి మల్లికార్జునరావు యన్ సంజీవ్ నాయకులు శరత్ వాసు రాజేశ్వరి గడిదాసు వెంకన్న లిక్కీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# టీమిండియా టీ20 కెప్టెన్సీ.. తొలిసారి స్పందించిన శ్రేయస్ అయ్యర్

భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నియామకంఇదొక గొప్ప గౌరవమంటూ బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపిన అయ్యర్ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా గేమ్స్‌కు అయ్యర్ సారథ్యంభారత టీ20 క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఎంపికైన విషయం తెలిసిందే. ఈ కీలక బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా స్పందించారు. రానున్న ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు 2026 ఆసియా గేమ్స్‌లోనూ టీమిండియాను అయ్యర్ నడిపించనున్నాడు. ముంబై టీ20 లీగ్‌లో ఓ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అయ్యర్, తనపై నమ్మకం ఉంచిన బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు.దేశానికి నాయకత్వం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే ప్రత్యేకం. అలాంటిది ఇప్పుడు జట్టుకు నాయకత్వం వహించడం మరింత ఆనందాన్ని ఇస్తోంది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, కెప్టెన్సీతో జట్టును విజయాల బాట పట్టించడం 'ఐసింగ్ ఆన్ ది కేక్' లాంటిది. ఇన్నేళ్లుగా నాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమ, మద్దతుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను" అని శ్రేయస్ అయ్యర్ వ్యాఖ్యానించాడు.కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ మరోవైపు కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టత ఇచ్చాడు. రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం తేలికైన నిర్ణయం కాదని అగార్కర్ అంగీకరించాడు. అయితే, జట్టు దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ఈ మార్పు అవసరమైందని తెలిపాడు."అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ అయ్యర్ స్థిరంగా రాణిస్తున్నాడు. అతడిలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించాం" అని అగార్కర్ పేర్కొన్నాడు. ఈ కొత్త బాధ్యతతో శ్రేయస్ అయ్యర్ ముందు పెద్ద సవాలు ఉంది. కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవడంతో పాటు రాబోయే కీలక టోర్నమెంట్లలో జట్టును విజయపథంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత అతడిపై ఉంది.

# వైభవ్ సూర్యవంశీకి బంపరాఫర్.. యువ కెరటం కోసం బీసీసీఐ కీలక నిర్ణయం

15 ఏళ్లకే టీమిండియాలోకి వచ్చిన యువ సంచలనం వైభవ్ ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు తల్లిదండ్రులను తీసుకెళ్లేందుకు అనుమతి వారి ప్రయాణ ఖర్చులన్నీ బీసీసీఐయే భరిస్తుందని ప్రకటన భారత క్రికెట్‌లో సంచలనం సృష్టించిన 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి బీసీసీఐ అండగా నిలిచింది. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికైన వైభవ్, రాబోయే ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు తన తల్లిదండ్రులను వెంట తీసుకెళ్లేందుకు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. అంతేగాక వారి ప్రయాణ ఖర్చులన్నీ బోర్డే భరిస్తుందని ప్రకటించింది.స్పోర్ట్‌స్టార్ కథనం ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఒత్తిడిని, కొత్త వాతావరణాన్ని తట్టుకుని నిలబడటానికి కుటుంబ సభ్యుల తోడు అతనికి ఎంతో సహాయపడుతుందని బీసీసీఐ భావిస్తోంది. "అతను ఇంకా చిన్నపిల్లవాడు కావడంతో కొత్త వాతావరణంలో సులభంగా సర్దుకుపోవడానికి అతని తల్లిదండ్రులను కూడా వెంట తీసుకెళ్లేందుకు అనుమతించాం. వారి ప్రయాణ ఖర్చులన్నీ బోర్డే భరిస్తుంది" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. ప్రస్తుతం వైభవ్, ట్రై-నేషన్ సిరీస్ కోసం ఇండియా-ఏ జట్టుతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్నాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్ సూర్యవంశీ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ టోర్నీలో మొత్తం 776 పరుగులు సాధించి, టాప్ స్కోరర్‌గా ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అంతేగాక 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్', 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ అద్భుత ప్రదర్శనే అతనికి ఐర్లాండ్, ఇంగ్లండ్, ఆసియా క్రీడల కోసం టీమిండియా టీ20 జట్టులో చోటు కల్పించింది.వైభవ్ తనను తానే ఎంపిక చేసుకున్నాడు: చీఫ్ సెలక్టర్ అగార్కర్ ఈ యువ ఆటగాడి ఎంపికపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. "వైభవ్ తన ప్రదర్శనతో తనను తానే జట్టులోకి ఎంపిక చేసుకున్నాడు. అతని గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్లేఆఫ్స్‌లో దాదాపు ఒంటిచేత్తో రాజస్థాన్ రాయల్స్‌ను నడిపించాడు. అంత పోటీ, ఒత్తిడి ఉండే ఐపీఎల్‌లో ఒక యువ ఆటగాడు ఈ స్థాయిలో రాణించడం అసాధారణం. అతను మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా ఉన్న ఆటగాడు. అందుకే అతనిపై మాకు భారీ అంచనాలు ఉన్నాయి" అని అగార్కర్ స్పష్టం చేశాడు.





## 19 ఏళ్ల పిన్న వయసులో ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన రష్యన్ భామ

ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచిన మిర్రా ఆండ్రీవా1992లో సెలెస్ తర్వాత ఈ ఘనత సాధించిన పిన్న వయస్కురాలిగా రికార్డుఫైనల్‌లో క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కాపై 6-3, 6-2 తేడాతో విజయంఆండ్రీవాకు ఇదే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌టెన్నిస్ ప్రపంచంలో సరికొత్త తార ఉదయించింది. రష్యాకు చెందిన 19 ఏళ్ల మిర్రా ఆండ్రీవా ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు. శనివారం జరిగిన ఫైనల్ పోరులో పోలండ్ క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కాపై 6-3, 6-2 తేడాతో నేరుగా సెట్లలో విజయం సాధించారు. ఈ విజయంతో, 1992లో మోనికా సెలెస్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా ఆండ్రీవా సరికొత్త రికార్డును నెలకొల్పారు.ఫిలిప్ చాట్రియర్ కోర్టులో జరిగిన ఈ తుదిపోరులో ఆండ్రీవా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కేవలం గంటా 22 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తన తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. టోర్నీ ఆద్యంతం కేవలం ఒక్క సెట్ మాత్రమే కోల్పోయిన ఆండ్రీవా, ఫైనల్‌లో 25 విన్నర్లతో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు.మరోవైపు, టోర్నమెంట్‌లో వరుస విజయాలతో ఫైనల్ వరకు దూసుకొచ్చిన క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కా పోరాటం ఫలించలేదు. అయితే, ఓపెన్ ఎరాలో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన తొలి క్వాలిఫయర్‌గా ఆమె రికార్డు సృష్టించారు. ఈ ప్రదర్శనతో మాయా తన కెరీర్ బెస్ట్ 21వ ర్యాంకుకు చేరుకోనుండగా, విజేత ఆండ్రీవా 6వ ర్యాంకుకు చేరుకోనున్నారు. ఛాంపియన్‌గా నిలిచిన ఆండ్రీవాకు 2.8 మిలియన్ యూరోలు, రన్నరప్‌గా నిలిచిన మాయాకు 1.4 మిలియన్ యూరోల ప్రైజ్‌మనీ లభించింది. ఈ విజయంతో ప్రస్తుత తరం మేటి క్రీడాకారిణిగా ఆండ్రీవా టెన్నిస్ ప్రపంచంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

# అరంగేట్రంలోనే మానవ్ సుతార్ అదుర్స్..

## ఆఫ్ఘన్‌పై పట్టుబిగించిన భారత్



మొహాలీలో భారత్-ఆఫ్ఘన్ ఏకైక టెస్టు564 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్‌కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్ స్పిన్నర్ మానవ్ సుతార్‌కు 3 వికెట్లురెండో రోజు ఆట ముగిసేసరికి ఆఫ్ఘనిస్థాన్ 113/5451 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియాఫాలో-ఆన్ గండంలో ఆఫ్ఘన్ జట్టుఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు సాధించిన గిల్ సేన, అనంతరం బౌలింగ్‌లోనూ చెలరేగి ఆఫ్ఘన్ జట్టును పీకల్లోతు కష్టాల్లోకి నెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. భారత జట్టు కంటే ఇంకా 451 పరుగులు వెనుకబడి ఉంది. అరంగేట్రం చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ 3 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు.అంతకుముందు, 564/8 పరుగుల వద్ద భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) బాధ్యతాయుతమైన అర్ధశతకం సాధించగా, మహమ్మద్ సిరాజ్ (22) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సుందర్ హాఫ్ సెంచరీ పూర్తి కాగానే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, బౌలర్లకు రెండు సెషన్ల సమయం ఇచ్చాడు.తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు బరిలో దిగిన ఆఫ్ఘనిస్థాన్ ఆదిలోనే తడబడింది. పదునైన బంతులతో అదరగొట్టిన మానవ్ సుతార్, అబ్దుల్ మాలిక్‌ను తన తొలి వికెట్‌గా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ నిప్పులు చెరిగే బంతితో సెదిఖుల్లా అటల్ వికెట్ తీశాడు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో బ్యాటర్లపై ఒత్తిడి పెంచిన సుతార్, రహ్మానుల్లా గుర్బాజ్‌ను కూడా ఔట్ చేశాడు.ఒకవైపు వికెట్లు పడుతున్నా, రహ్మత్ షా (43 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి ఆఫ్ఘన్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిదితో కలిసి 36 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కాసేపటికే అఫ్సర్ జజాయ్, సుతార్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ఫాలో-ఆన్ గండంలో పడింది. రేపు ఆటకు మూడు రోజు కాగా, ఆఫ్ఘన్ జట్టును వీలైనంత త్వరగా ఆలౌట్ చేయాలని టీమిండియా భావిస్తోంది.

## ఆఫ్ఘన్‌తో టెస్టు.. 564 పరుగుల వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్




ఆఫ్ఘనిస్థాన్‌తో ఏకైక టెస్టులో భారత్ భారీ స్కోరు564/8 వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియాశతకాలతో మెరిసిన శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌రిషభ్ పంత్, సాయి సుదర్శన్ అర్ధశతకాలుఆఫ్ఘన్ బౌలర్ సలీం సఫీ 6 వికెట్ల ప్రదర్శనఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోర్ సాధించింది. రెండో రోజు ఆట రెండవ సెషన్‌లో టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 564 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. భారత బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (126), కేఎల్ రాహుల్ (101) శతకాలతో కదం తొక్కారు.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చేలాయించారు. గిల్, రాహుల్ సెంచరీలతో బలమైన పునాది వేయగా, మిడిలార్డర్‌లోనూ పరుగుల వరద కొనసాగింది. రిషభ్ పంత్ (81), సాయి సుదర్శన్ (81) అర్ధశతకాలతో రాణించి జట్టు స్కోరును మరింత పెంచారు. వాషింగ్టన్ సుందర్ 52 పరుగులతో అజేయంగా నిలిచాడు.మహ్మద్ సిరాజ్ 12 బంతుల్లోనే 22 పరుగులు చేయడం విశేషం. అందులో 4 ఫోర్లు, 1 సిక్సు ఉండడం సిరాజ్ దూకుడుకు నిదర్శనం. కొత్త కుర్రాడు మానవ్ సుతార్ 2 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 28 పరుగులు చేశాడు. భారత బ్యాటర్లు విజృంభించినప్పటికీ, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ మహ్మద్ సలీం సఫీ తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.

## షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు.. ‘నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ’ బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. ‘మున్నాభాయ్ వీదీదీూ’ చిత్రంతో పాటు ‘సిటీ ఆఫ్ డ్రీమ్స్’ వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## ఈవెంట్‌లో నేలపై కూర్చున్న నాగ్ అశ్విన్.. స్టార్ డైరెక్టర్ సింప్లిసిటీకి నెటిజన్స్ ఫిదా!

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతులైన దర్శకుల్లో నాగ్ అశ్విన్ ఒకరు. ‘ఎవడే సుబ్రహ్మణ్యం’తో దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన, ‘మహానటి’తో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అనంతరం ‘కల్కి’ వంటి భారీ పాన్ ఇండియా చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె వంటి దిగ్గజ నటులను ఒకే తెరపై అద్భుతంగా ఆవిష్కరించి ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం ‘కల్కి 2’ పనుల్లో బిజీగా ఉన్న నాగ్ అశ్విన్, దర్శకుడిగానే కాకుండా నిర్మాతగా కూడా తన అభిరుచిని చాటుకుంటున్నారు. వైజయంతి మూవీస్ సమర్పణలో తెరకెక్కుతున్న ‘సింగ్ గీతం’ చిత్రాన్ని ఆయన నిర్మిస్తున్నారు. లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూన్ 11న తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.తెలుగు వార్తలు ఈ నేపథ్యంలో ఆదివారం చెన్నైలో నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా లోకనాయకుడు కమల్ హాసన్ పాల్గొనడం ఈ వేడుకకు మరింత ప్రత్యేకత తీసుకొచ్చింది.



అయితే కార్యక్రమం సందర్భంగా చోటుచేసుకున్న ఒక సంఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. హాజరైన అతిథుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో గెస్టుల కోసం ఏర్పాటు చేసిన సీట్లు సరిపోలేదు. దీంతో వచ్చిన వారెవరూ ఇబ్బంది పడకూడదని భావించిన నాగ్ అశ్విన్, ఎలాంటి హంగామా లేకుండా తనకు కేటాయించిన సీటును వదిలి నేలపై కూర్చున్నారు.తాను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టార్ డైరెక్టర్ అన్న విషయం పక్కన పెట్టి, సాధారణ వ్యక్తిలా సోఫాల పక్కనే నేలపై కూర్చుని కార్యక్రమాన్ని వీక్షించారు. కమల్ హాసన్ వంటి సినీ దిగ్గజాల పక్కన కూర్చునే అవకాశం ఉన్నప్పటికీ, అతిథుల సౌకర్యానికే ప్రాధాన్యత ఇవ్వడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగ్ అశ్విన్ నిరాడంబర స్వభావాన్ని నెటిజన్లు ప్రశంసిస్తూ, “విజయం ఎంత వచ్చినా వినయం కోల్పోలేదు”, “ఇదే నిజమైన గొప్పతనం” అంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమాలతోనే కాదు, తన వ్యక్తిత్వంతోనూ అభిమానుల మనసులు గెలుచుకుంటున్న నాగ్ అశ్విన్ మరోసారి తన సింప్లిసిటీతో ప్రత్యేకంగా నిలిచారు.

## సినీ పరిశ్రమకు విజయ్ ఆంటోనీ గుడ్‌బై చెప్పనున్నారా.. సంచలన కామెంట్స్ వైరల్

తమిళ స్టార్ హీరో, సంగీత దర్శకుడు విజయ్ ఆంటోనీ చేసిన తాజా వ్యాఖ్యలు అభిమానులను ఆశ్చర్యానికి గురిచేశాయి. విభిన్న కథలు, విలక్షణమైన పాత్రలతో దక్షిణాది ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఆయన, భవిష్యత్తులో సినిమాలకు దూరమయ్యే సూచనలు చేశారు. మరో మూడేళ్లలో చెన్నై నగరాన్ని శాశ్వతంగా వీడి గ్రామీణ ప్రాంతంలో స్థిరపడాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. విజయ్ ఆంటోనీ హీరోగా, దర్శకుడు శశి తెరకెక్కించిన ‘పిచ్చైకారన్’ (తెలుగులో ‘బిచ్చగాడు’) చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం ‘నూరు సామి’ విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో విజయ్ ఆంటోనీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



## బిగ్ బాస్ తెలుగు 10కి రంగం సిద్ధం.. నాగార్జున పవర్‌ఫుల్ ప్రోమో వైరల్!

తెలుగు బుల్లితెర ప్రేక్షకులను ఎన్నో ఏళ్లుగా అలరిస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో ‘బిగ్ బాస్ తెలుగు’ మరో సరికొత్త మైలురాయిని చేరుకోబోతోంది. విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో ఇప్పుడు పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ముగిసిన సీజన్-9లో కామన్ మ్యాన్ కళ్యాణ్ పడాల విజేతగా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. తాజాగా స్టార్ మా విడుదల చేసిన ‘బిగ్ బాస్ తెలుగు 10’ అధికారిక ప్రోమో సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకుంటోంది. ఎప్పటిలాగే కింగ్ నాగార్జున తన స్టైలిష్ లుక్, ఎనర్జీతో ప్రోమోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈసారి ప్రోమోను మరింత గ్రాండ్‌గా, భావోద్వేగాలకు దగ్గరగా రూపొందించారు.తెలుగు వార్తలు ప్రోమోలో నాగార్జున మాట్లాడుతూ.. “బిగ్ బాస్ అంటే ఎన్నో యుద్ధాలు గెలిచిన రాజ్యం మాత్రమే కాదు.. లక్షలాది హృదయాలను గెలుచుకున్న మహా సామ్రాజ్యం” అంటూ షో ప్రస్థానాన్ని గుర్తు చేశారు. ఈ సామ్రాజ్యాన్ని నడిపేది తాను కాదని, బిగ్ బాస్‌ను ప్రేమించే ప్రేక్షకులేనని చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. ఈసారి ప్రోమోలో సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను చూపించారు. సెలూన్ షాపుల నుంచి ఐటీ కార్యాలయాల వరకు, కుటుంబ సభ్యుల నుంచి యువత వరకు అందరూ బిగ్ బాస్ కోసం ఎలా ఎదురుచూస్తారో చూపిస్తూ షో ప్రజల్లో ఎంతటి ఆదరణ సంపాదించుకుందో ప్రతిబింబించారు. ఎమోషన్స్, టాస్కులు, గొడవలు, స్నేహాలు, వినోదం కలగలిసిన ఈ షో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతుందనే సంకేతాలను ఇచ్చారు.ప్రోమోలో వినిపించిన “నాగ్ సార్‌కి మేము కల్ట్ ఫ్యాన్స్” అనే బ్యాక్‌గ్రౌండ్ సాంగ్ కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ ప్రోమోకు లక్షలాది వ్యూస్ రావడంతో పాటు అభిమానులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఇక ప్రోమో చివర్లో నాగార్జున చెప్పిన డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. “ఈ ప్రస్థానం మరో కొత్త చాప్టర్‌కు సాక్ష్యం కాబోతోంది. ఈసారి మీరు చూడబోయేది బిగ్ బాస్ దశావతారం. ఈసారి ఆటలో సవాల్ కాదుడ ఆటే సవాల్!” అంటూ ఆయన చెప్పడంతో షోపై అంచనాలు





అమాంతం పెరిగిపోయాయి. ఈ వ్యాఖ్యలను బట్టి చూస్తే, పదో సీజన్‌లో కంటెస్టెంట్ల ఎంపిక, టాస్కులు, గేమ్ ప్లాన్ గత సీజన్ల కంటే మరింత ఉత్కంఠభరితంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుల్లితెర ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘బిగ్ బాస్ తెలుగు 10’ త్వరలోనే ప్రారంభం కానుండగా, ఈసారి ఎలాంటి సంచలనాలు నమోదవుతాయో చూడాలి.



## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?.. నెట్టింట వైరల్‌గా మారిన ‘మంగళసూత్రం’ ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే ‘మిన్ను’ (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.



## రాంచరణ్ బాడీగార్డ్ కెవిన్ ‘ చికిరి చికిరి’ హుక్ స్టెప్ చూశారా..?

గ్లోబల్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటించిన పెద్ది సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ రిలీజ్ ముందు మేకర్స్ విడుదల చేసిన చికిరి చికిరి సాంగ్ నెట్టింటిని ఏ స్థాయిలో షేర్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే ఇండియాతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న మూవీ లవర్స్, రాంచరణ్ అభిమానులు ఈ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఓ స్పెషల్ పర్సన్ ఇదే పాటకు డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఎవరా వ్యక్తి అనుకుంటున్నారా..? రాంచరణ్ పర్సనల్ బాడీగార్డ్ కెవిన్ కుంట. కొన్నాళ్లుగా నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్న ఈ సెలబ్రిటీ బాడీగార్డ్ చికిరి చికిరి పాటకు హుక్ స్టెప్ వేశాడు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. షేర్ చేసిన కొన్ని గంటల్లోనే 21 మిలియన్లకుపైగా వ్యూస్ వచ్చాయంటే కెవిన్ కుంట క్రేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడీ వీడియో నెట్టింటిని షేక్ చేస్తోంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656